ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

మంగళవారం 15-04- 2025 | సంపుటి: 27 సంచిక: 23 | Tuesday 15 -04- 2025 | Vol.No 27 Issue No .23 | తెలంగాణ ఎడిషన్ | TELANGANA EDITION | పేజీలు: 12+12 | వెల: రూ.4.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA | www.visionandhra.in

## అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

- పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్14 : భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులుఅర్పించారు.అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉప



ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.



మిగతా2లో..

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

### వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు

- ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది
- మంత్రులతో కలిసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్14 : తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగా

## కంచెగచ్చిబౌలి భూముల వివాదం

### సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు



మిగతా2లో..

న్యూఢిల్లీ,ఏప్రిల్14 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చి బౌలి భూముల వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలు చేశారు.ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ-, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీం కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు- మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో

## పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

- మేం రక్షణకు పాటు పడుతుంటే... వారు ధ్వంసం చేస్తున్నారు
- హైదరాబాద్ కంచె గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

చండీఘడ్,ఏప్రిల్14 : అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను



మిగతా2లో..

దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని

## గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

- జంతువులను కూడా చంపలేదు
- తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని చెప్పాలి
- మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు తదితరులు



మిగతా2లో..

హైదరాబాద్,ఏప్రిల్14 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్ఇపకొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని

## పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

- ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష
- అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం
- దళితులకు అభయహస్తం ఎప్పడిస్తారో చెప్పాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్

హైదరాబాద్,ఏప్రిల్14 : కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో



మిగతా2లో..

ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కే యడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నా మంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే

## అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

- ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక చర్యలు
- దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే
- అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక
- రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం
- పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

గుంటూరు,ఏప్రిల్14 : అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్ర



మిగతా2లో..



మాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు- భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య

## ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

### మంత్రులు ఉత్తమ్, దామోదర వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్14 : అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసినట్లు- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసిన మంత్రివర్గం.. తొలికాపీని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తొలి నుంచి ప్రయత్నం వేగవంతం



మిగతా2లో..

## గిగ్ అండ్‌ప్లాట్‌ఫామ్ వర్కర్స్ కు రక్షణ

### ముసాయిదా బిల్లు రూపకల్పనకు సిఎం ఆదేశం



మిగతా2లో..

హైదరాబాద్,ఏప్రిల్14 : గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్' కు మేడే సందర్భంగా ప్రభుత్వం శుభవార్త అందించబోతోంది. వారి రక్షణకు చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలని కార్మిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా బిల్లు రూపొందించాలన్నారు. గిగ్ వర్కర్ల భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వారికి

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

లుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్–ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్–ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్– ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంచెగచ్చిబౌలి భూముల వివాదం

చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది.

ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది. ఈ విషయం తెలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలకు దిగారు. వీరి ఆందోళన తీవ్ర తరం చేయడంతో.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సైతం వారికి మద్దతు ప్రకటించాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులతో పాటు– ప్రతిపక్షాలు ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లు– నరకవద్దంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇంకోవైపు ఈ భూములపై రేవంత్ రెడ్డి సర్కార్ ఓ లేఖ విడుదల చేసింది. 2003లో ఈ భూములను నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం ఐఎంజీ సంస్థకు విక్రయించిందని తెలిపింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసిందని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఈ భూములు ప్రభుత్వానికి కేటాయించడంతో.. అందుకు ప్రతిగా ప్రభుత్వం మరో చోట వందలాది ఎకరాలను సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిందని ఆ లేఖలో ప్రభుత్వం సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.

# గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరలేదు

నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్‌సియూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు. ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందంటూ కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీ–ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పర్యావరణ విధ్వంలో కాంగ్రెస్ బిజీ

ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు– వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు.

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యం÷–ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు– కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు. అంబేద్కర్ నమ్మిన సిద్దాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు– ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ– పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు– వస్తయా, ఇయ్యకపోతే సీట్లు– వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబందు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్ర్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు– పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ.12 లక్షలు కాదుకదా రూ.12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ.6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ.2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోడీకి నచ్చదు కానీ రూ.16.50 లక్షల కోట్లు– పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.

# అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019–24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. మీలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది.. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం మీలో కనిపిస్తుంది అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది.. మనం ఇలా సంతోషంగా ఉన్నామంటే అంబేద్కర్ రాజ్యాంగమే కారణం.. నేను మీకు ఆయుధాలు ఇవ్వలేదు... ఓటు హక్కు ఇచ్చాను అని అంబేద్కర్ అన్నారు.. గత ఐదేళ్లలో ఆనందంగా ఉన్నారా అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. ఇక, రాజధానిని స్మశానం అన్నారు.. ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో మాట్లాడుకుంటున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకూ భయంకరమైన వాతావరణం ఉంది.. నా జీవితంలో అలాంటిది ఎప్పుడూ చూడలేదు.. నేనుకూడా బయటకు రాలేని పరిస్థితి ఉండేదన్నారు.. హెలికాప్టర్ లో వస్తే కింద ఉన్న చెట్లను నరికేశారు.. ఎన్నికలలో నిలబెట్టిన వారిలో 94 శాతం మంది గెలిపించారు.. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం.. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు–ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేద్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను.. చిన్న రేకుల ఇంట్లో ఉంటు–న్నారు.. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు.. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది.. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ–4 కార్యక్రమం అన్నారు. ఇక, ప్రతినెలా మీటింగులు పెట్టాం.. గ్రామంలో ఎక్కడా దళితులపై దాడులు జరగకూడదని ఆదేశించాను.. ఇప్పుడు ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు.. భవిష్యత్తులో ఎస్సీల పిల్లలందరూ చదువుకునేలా చూస్తాం.. రత్నలత తండ్రి ఎంత ఆనందంగా ఉన్నారో చూశాం.. కూతురు విదేశంలో ఉద్యోగం చేస్తున్నదుకు సంతోషంగా ఉందన్నారని చంద్రబాబు తెలిపారు.

## ఎస్సీ వర్గాకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ మంత్రులు ఉత్తమ్, దామోదర వెల్లడి


చేశామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. 15 శాతం రిజర్వేషన్లలో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తామని.. ఇవాళ్టి నుంచి భారీ స్థాయిలో నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. వర్గీకరణ గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేద.. తమ ప్రభుత్వం వచ్చాకే వర్గీకరణ పూర్తైందని అన్నారు. సోషల్ జస్టిస్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నదనే దానికి నిదర్శనం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో కేబినెట్ కమిటీ–వేసి ముందుకు వెళ్లినట్లు మంత్రి దామోదర తెలిపారు. ఏకసభ్య కమిషన్ నియమించి నిష్పాక్షింగా రిపోర్టు ఇచ్చినట్లు చెప్పారు. 90 రోజుల్లో షమీమ్ అక్తర్ కమిటీ– రిపోర్టు ఇచ్చిందని అన్నారు. వర్గీకరణ అంశంలో కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి దామోదర తెలిపారు.

# గిగ్ అండ్‌ప్లాట్‌ఫామ్ వర్కర్స్ కు రక్షణ

బీమా, ఇతర హక్కులు కల్పించేలా బిల్లు ఉండాలన్నారు. బిల్లు ముసాయిదాను ఆన్‌లైన్‌లో పెట్టాలని.. ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలని సీఎం ఆదేశించారు. సూచనలను తీసుకొని, వాటిని పరిశీలించి తుది ముసాయిదాను రూపొందించాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్‌వర్కర్ల చట్టంలో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. కంపెనీలు, అగ్రిగేటర్లను సమన్వయం చేసేలా కొత్త చట్టం ఉండాలని చెప్పారు. ఈ నెల 25 నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలన్నారు. మే డే రోజున చట్టం అమల్లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేయాలని కార్మిక శాఖ ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

## బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం మనకెన్న అవకాశాలు కల్పించింది : వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలిః ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌక్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసిన ఎంపీ, ఎమ్మెల్యే లు అనంతరం వారు మాట్లాడారు.... లిప్రపంచంలో ఎక్కడా లేని రాజ్యాంగం భారతదేశంలో ఉందని అన్నారు. అంబెడ్కర్ జయంతిని పల్లె పట్నం అనే తేడా లేకుండా నిర్వహించుకోవడం సంతోషం అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేలా దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత మన పైన ఉందని అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్. ఆకుల ప్రవీణ్ సుభాష్ దరం పాల్ సతీష్ మహేందర్ జోగుడవి వేద వ్యాస్ కృష్ణ యాదవ్



సూర్య కిరణ్ ముకుందరావు తదితరులున్నారు.


# నేత్ర దానం చేసిన ఆగీర్ గోవర్ధన్

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : పాలమూరుకు చెందిన వ్యాపారవేత్త ఆగీర్ గోవర్ధన్ ( 85) నేత్ర దానం చేసి మరణాంతరం నలుగురికి చూపును ప్రసాదించి సమాజానికి స్ఫూర్తిగా నిలిచారు. గత ఏడాది మరణించిన గోవర్ధన్ సతీమణి నేత్రం చేసి చూపును ప్రసాదించగా ఆదివారం తన నివాస గృహంలో కన్ను మూసిన గోవర్ధన్ సైతం నేత్ర దానం చేసి ఆదర్శంగా నిలిచారు. మహబూబ్ నగర్ లోని తెలంగాణ చౌరస్తా వద్ద ఉన్న సూపర్ మార్కెట్ నిర్వహిస్తున్న. గోవర్ధన్ తనయులు ఆగీర్ చంద్రశేఖర్, నరేదర్, రాఘవేందర్ లు తమ తండ్రి మరణించిన విషయాన్ని రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ కు సమాచారం అందించారు. ఈ మేరకు ఎల్.వి. ఆసుపత్రి కి చెందిన టెక్నీషియాన్ శివ సత్వరమే స్పందించి మృతుడు గోవర్ధన్ ఇంటికి చేరుకొని ఆయన నుంచి కార్నియాను సేకరించి కుటుంబ సభ్యులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. కాగా గతంలో తల్లి నేత్రాలను, తాజా గా తండ్రి నేత్రాలను దానం చేసిన ఆగీర్ కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ అభినందించారు. మరణాంతరం ప్రతి ఒక్కరూ నేత్ర దానం చేసి నలుగురికి చూపును ప్రసాదించాలని కోరారు. నేత్ర దానం చేసేందుకు ముందుకు వచ్చే వారు 9666900900 కు సంప్రదించాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ పై అభిమానం చాటిన వికలాంగులు సుంకే సంగమేశ్వర్

## పోయింది అధికారం మాత్రమే అభిమానం కాదు కేటీఆర్ కు 5000/- పింఛన్ అందజేత.

అందోల్ /మెదక్ ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలం ఆర్. ఇటక్యాల గ్రామానికి చెందిన హెచ్. సి. యూ విద్యార్థి సుంకే సంగమేశ్వర్ కు కళ్ళు లేకున్న కేసీఆర్ పెద ప్రజలకు,వికలాంగులకు అందించిన పథకాలు బాగున్నాయని తెలిపారు. 500/– రూ "ఉన్న వికలాంగుల పింఛన్ ను 4000/– కు పెంచి వికలాంగులకు పెద్ద దిక్కుగా కేసీఆర్ అయ్యారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ లో నిర్వహించె బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తన వంతుగా తనకు వచ్చే వికలాంగుల పింఛన్ నుండి 5000/– రూ "లను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్



మాట్లాడుతు తనకు కంటి చూపు లేకున్నా గొప్ప గుణమున్న హెచ్ సీయూ విద్యార్థి సంగమేశ్వర్ కు హ్యాట్సాఫ్ అని అభినందనలు తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




గజ్వేల్, 14 ఏప్రిల్ 2025 (విజన్ ఆంధ్ర) : భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రగతికి దిక్సూచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బిజెపి గజ్వేల్ పట్టణ శాఖ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆదేశాల మేరకే బిజెపి అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ తలారి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్పాల వెంకట రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్రమోడి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో వారి యొక్క రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలోని ప్రగతిని కొనసాగిస్తూ, దేశంలోని అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తూ, ముఖ్యంగా మహిళలు చట్టసభల్లో సముచిత న్యాయం కల్పిస్తూ, ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా తీర్చి దిద్దుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మన్నెం శశిదర్ రెడ్డి, నాయిని సందీప్ కుమార్, మడుగురి నరసింహ మాదిరాజ్ , గణపతి, శ్రీనివాస్ కొల్పుల నరేందర్, వడ్డేపల్లి ప్రసాద్, దువ్వల రాజు యాదవ్, రేవంతుల సురేష్,కోర్ల సూర్యారావు,వ్యాసబట్టు వేణుగోపాల్, కొమ్మ అరుణ్ యాదవ్, గుప్త రామకృష్ణ ముదిరాజ్ గడియారం రాజేశ్వర్, మహిళ మోర్చ నాయకురాలు చిలువేరు కుంకుమరాణి, భావోజు స్వరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అంబేడ్కర్ ఆశయాలరకు తూట్లు !

అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. నిజంగానే మనం అంబేడ్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టు దలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమానతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బ తీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండ లేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తు న్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపే స్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నా యనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్చరించ కుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్ధరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబంధు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా.. ఓహో అంటూ కాలం గడుపు తున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేడ్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేడ్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేడ్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం.

## నూతనంగా ఎన్నికైన లయన్ గంప. నాగేశ్వర్ రావు , లయన్ అశోక్ కుమార్ స్వైన్ లకు ఘన సత్కారం



హైదరాబాద్, ఏప్రిల్ 2025 (ఆకెళ్ళ విశ్వనాథ్ ) : లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 హెచ్ ఫెలిసిటేషన్స్ డిజి (ఎలెక్ట్), ఎస్విడిజి (ఎలెక్ట్ ) 2025–26 కార్యక్రమం శుక్రవారంనాడు సికింద్రాబాద్‌లోని లయన్స్ భవన్‌లో సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 హెచ్ లయన్స్ క్లబ్ కి నూతన డిస్ట్రిక్ట్ గవర్నర్ గా ఎన్నికైన లయన్ గంప. నాగేశ్వర్ రావు ,రెండవ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా లయన్ అశోక్ కుమార్ స్వైన్ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ ఎన్. మనోహర్ రెడ్డి జిల్లా గవర్నర్ , గౌరవ అతిథిగా రెండవ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్, సీనియర్ 320 హెచ్ సభ్యులు హాజరై, లయన్ గంప. నాగేశ్వర్ రావు , లయన్ అశోక్ కుమార్ స్వైన్ లను అభినందించి, శుభాకాంక్షలు తెలిపి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథి లయన్ ఎన్. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, మన డైనమిక్ లయన్స్ డిస్ట్రిక్ట్ 320 హెచ్ యొక్క కొత్తగా ఎన్నికైన డిజి బృందాన్ని, ఈ అసాధారణ నాయకులను సత్కరించడానికి మనం సమావేశమవడం నిజంగా సంతోషకరమైన సందర్భం అన్నారు. జిల్లా 320 హెచ్ ఇక్కడ హెచ్ అంటే ఆశ, సామరస్యం, ఆనందం, హృదయపూర్వక సేవ. ఎల్లప్పుడూ జరిగే జిల్లా, దాని విలువలను గౌరవించడం అలాగే ఎప్పటికీ లయన్స్ అనే స్ఫూర్తితో ఉన్నతంగా ఉండడం సేవ చెయ్యడం కార్తవ్యంగా ఉండాలని తెలిపారు. మంచి సేవలందిస్తూ అందరి ప్రశంసలు పొందాలని



మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సన్మానం కార్యక్రమంలో లయన్ ఎన్. విశ్వేశ్వరరావు కార్యక్రమ కన్వీనర్ , లయన్ కమలాకర్ ముస్త్యాల జిల్లా క్యాబినెట్ కార్యదర్శి (డి), లయన్ ఎస్ పి.వై. రెడ్డి జిల్లా క్యాబినెట్ కోశాధికారి (డి), పిఎంసిసి లయన్ జె. జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన సలహాదారు (డి), పిడిజి లయన్ పి రవీంద్రనాథ్ గుప్తా ప్రధాన సలహాదారు జిల్లా ఈవెంట్స్ (డి), జిఎటి, ఆర్‌సి, జెడ్‌సి, ఇతర క్యాబినర్ (డి) లయన్ షకీల్ అహ్మద్, లయన్ శ్రీనివాస్ కల్లూరి పాల్గొని మాట్లాడుతూ, ఈ గొప్ప మైలురాయిని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, కలిసి సేవ చేద్దాం , జిల్లా 320 హెచ్ యొక్క తమ కొత్త డిజి బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర 320 హెచ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించే పార్టీ భారతీయ జనతా పార్టీ...





శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర): పదేళ్ళు అధికారంలో ఉండి అంబేద్కర్ ఆశయాలను అవమానించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది కపట ప్రేమను చూపిస్తూ రెండుసార్లు ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించి అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ం -కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్. మహనీయుని జయంతి సందర్భంగా ఈరోజు చందానగర్ డివిజన్ వేమన కాలనీ వీకర్ సెక్షన్ ,హైదర్ నగర్ ,ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ చౌరస్తా మరియు మియాపూర్ డివిజన్ ఓంకార్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి,ఆయన తన జీవితాంతం అంటరానితనం మరియు కుల వివక్ష వంటి సామాజిక దురాచారాలపై పోరాటం చేస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి విద్య, సమానత్వం మరియు గౌరవం లభించే విధంగా కృషి చేసిన నాయకుడు అంబేద్కర్ .ఆయన చేసిన అవిశ్రాంత కృషి ఫలితంగానే నేడు మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను కలిపిస్తుందని గుర్తు చేస్తూ, భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ అంబేద్కర్ పోషించిన పాత్ర ఎన్నటికీ మరువలేనిది. ఆయన తన అపారమైన జ్ఞానంతో, దూరదృష్టితో ఒక బలమైన మరియు సమగ్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించారు. ఈ రాజ్యాంగం దేశంలోని బలహీన వర్గాలకు ఒక రక్షణ కవచంలా నిలుస్తుంది అన్నారు. నేటికీ, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు పూర్తిగా నెరవేరలేదు. కుల వివక్ష, అసమానతలు ఇంకా మన సమాజంలో అక్కడక్కడ ఉన్నాయని ,ఆయన చూపిన బాటలో మనం నడవాలని,ప్రతి ఒక్కరూ సమానంగా చూడబడే ఒక న్యాయమైన మరియు సమతావాద సమాజాన్ని నిర్మించడానికి మనమంతా కలిసి కృషి చెయ్యాలి అని తెలియజేస్తూ.యువత డాక్టర్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన పట్టుదల, జ్ఞాన తృష్ణ మరియు పోరాట తత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలి సూచిస్తూ ,ఆయన ఆశయాలను నెరవేర్చడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, మహిళా మోర్చా, బీజేవైఎం, దళిత మోర్చా, మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గారి 134, వ జయంతి





మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 14: డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గారి 134, వ జయంతి సందర్భంగా పట్టణంలోని కోర్టు సెంటర్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, తదితరులు. భారత రాజ్యాంగ నిర్మాత,దళిత,బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత,భారతరత్న డా. బి.ఆర్ అంబేడ్కర్ గారి 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు.ఏ ట్యాంక్ బండ్ ..ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్. తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు బండి రమేష్. రూబీ స్టీవెన్సన్.. తది తరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు అర్పించిన "మంత్రి కొండా సురేఖ"

వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర ): సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్బంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ. ఈ సందర్బంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడతూ సమానత్వానికి శిల్పి,రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమే. పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ .అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచ వ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ . నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకం. భారత రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని సేవలు స్మరిస్తూ ఘననివాళులు...

## పరీక్షా ఫలితాలే జీవితానికి ఫైనల్ కాదు

తెలుగు రాష్ట్రాల్లో పరీక్షలు ముగిశాయి. ఫలితాలు వస్తున్నాయి. ఆనందం, ఆశ, ఆందోళన, బాధ %-% అన్ని కలగలసిన భావోద్వేగాలు. అయితే... ఫలితాల ఒత్తిడిలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు ప్రతీ ఏటా పెరుగుతున్నాయి, మనసును కలచివేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఇంటర్ ఫలితాల తర్వాత పలు దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకున్నాయి.

క్షణికావేశం – శాశ్వత నష్టం!

పరీక్షల్లో ఫెయిల్ కావొచ్చు. తక్కువ మార్కులు రావొచ్చు. వాటికి రాయడానికి మళ్ళీ అవకాశాలు ఉంటాయి కానీ జీవితం మాత్రం ఒక్కటే. ఒక్క ఫలితంతో మన భవిష్యత్తు ముగుస్తుందనే భావన అత్యంత ప్రమాదకరం. ఒక్కసారి ఆలోచించండి – ఫలితం జీవితానికి అంతిమ తీర్పు కాదు. మన ప్రయత్నం, పట్టుదలే నిజమైన ప్రమాణాలు.

పరీక్షలు మార్గాలు చూపిస్తాయి – గమ్యాన్ని కాదు

పరీక్షలో వచ్చిన మార్కులు ఓ అంచనా మాత్రమే. ప్రతిభ, సామర్థ్యం, భవిష్యత్తు ఇవన్నీ ఒక్క పరీక్ష ఫలితంతో కొలవలేం. ప్రపంచంలో ఎందరో మహానుభావులు చదువులో ఫెయిల్ అయినప్పటికీ జీవితంలో చరిత్ర సృష్టించారు. ఐన్‌స్టీన్, ఎడిసన్, డా. కలాం లాంటి వారు మనకు స్పష్టమైన ఉదాహరణలు.

తల్లిదండ్రులు ఆలోచించాల్సింది

పిల్లలు విజయవంతం కావాలనేది ప్రతి తల్లి తండ్రి ఆకాంక్ష. కానీ అదే ఆశ ఒత్తిడిగా మారితే అది పిల్లల మనోస్థితిని దెబ్బతీస్తుంది. "ఎన్ని మార్కులు తెచ్చావ్?" అనకండి "ఏం నేర్చుకున్నావ్?", "ఎక్కడ మెరుగవ్వాలి?" అని అడగండి. పిల్లలను ఇతరులతో పోల్చకండి. వారి ప్రయత్నాన్ని మెచ్చండి. ప్రేమతో ఆదరించండి.

యువత గుర్తుంచుకోవాల్సింది:


ఫెయిల్ అయ్యావంటే అది ముగింపు కాదు. అది మరో అవకాశం. మళ్ళీ లేచి నిలబడటానికి, కొత్తగా ప్రారంభించడానికి అవకాశం. నీ నమ్మకం, నీ శ్రమే నీ విజయానికి పునాది. మార్కులు కాదు, నీ పట్టుదలే నిన్ను ముందుకు నడిపిస్తుంది.

సమాజపు ఆలోచన దోరణి మారాలి :

"మార్కులే పరమావధి" అనే సంకుచిత దృక్పథం విద్యార్థులపై తెలియని ఒత్తిడిని పెంచుతోంది. దీనిని మార్చాల్సిన బాధ్యత తల్లిదండ్రులకూ, ఉపాధ్యాయులకూ, ప్రభుత్వానికీ, సమాజానికీ ఉంది. పిల్లల్లో నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సమస్యల పరిష్కార నైపుణ్యం పెంపొందించడమే అసలైన విద్య. ఆ దిశగా విద్యార్థులకు బోధన చేయడం అవసరం

విద్య అనేది ర్యాంకులు కోసం కాదు -వ్యక్తిత్వ వికాసం కోసం

విద్యా వ్యవస్థలు మార్కులకే కాకుండా జీవన నైపుణ్యాలకు ప్రాధాన్యం



ఇవ్వాలి. పిల్లలలో ధైర్యం, నిరీక్షణ, నిబద్ధత వంటి విలువలను పెంపొందించాలి. ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, సమాజం – అందరూ కలిసి విద్యార్థులకు మానసిక బలాన్ని కలిగించాలి. జీవితంలో అనేక అవకాశాలు ఉంటాయి కానీ జీవితం మాత్రం ఒక్కటే వుంటది పరీక్షలలో ఫెయిల్ అయ్యావనో , మార్కులు తక్కువ వచ్చాయనో, ర్యాంకులు రాలేదని ఎంతో విలువైన జీవితాన్ని మధ్యలోని ముగించి కన్నవారికి, అయినవారికి జీవితాంతము అంతులేని శోకాన్ని మిగిల్చకండి.

జీవితం చాలా విలువైనది, ఆత్మవిశ్వాసంతో జీవించి అనుకున్నది సాధించు..



**జి. అజయ్ కుమార్**

**కాలామిస్ట్‌జి**

## అంబేద్కర్ జయంతిని ఘనంగా జరిపిన ఎంసీపీఐ (యూ)నాయకులు

**అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి,లాల్ జెండా,నీల్ జెండా ఏకమవ్వాలి, లిగల్లీ గల్లీ లో జయంతిని ఘనంగా జరిపిన యం సి పి ఐ (యు)నాయకులు**

శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ):ఈరోజు యం సి పి ఐ (యు) మియాపూర్ డివిజన్ ఆధ్వర్యంలో నడిగడ్డ తండా, ముజఫర్ అహమ్మద్ నగర్ లో రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్134వ జయంతిని యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శి పల్లె మురళి, ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని దళితుల అభ్యున్నతి కోసం,మనుధర్మాన్ని తుద ముట్టించడం కోసం,సమాజంలో దళితులు గౌరవంగా బ్రతకడం కోసం,ఆర్థికంగా, రాజకీయంగా,సామాజికంగా ఎదగడం కోసం అంకితం చేశాడని, రాజ్యాంగంలో ఎన్నో హక్కులు పొందుపర్చడాని,అగ్రవర్ణాలపై ఆయన ఎన్నో పోరాటాలు జరిపాడని, గుడిమెట్లు,బడిమెట్లు ఎక్కే వీలు కల్పించాడని,మనిషిని మనిషిగా చూడని మనుధర్మ శాస్త్రాన్ని మంటల్లో కలిపాడని,బహుజన రాజ్యం రావాలని కలలు కన్నాడని,హిందు మతాన్ని బౌద్ధమతాన్ని స్వీకరించాడని,సమాన హక్కులు ప్రతిమనిషికి అందించాలని కోరాడని, ఈ దేశంలో అంటరానితనం పోవాలని అహర్నిశలు కృషి చేశాడని,ఆ మహనీయుని



స్ఫూర్తితో ఆయన ఆశయ బాటలో పయనించాలని,ఈ దేశంలో లాల్ నీల్ జెండాలను ఏకం చేసి మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోయం సి పి ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా నాయకులు అంగడి పుష్ప, యార్లగడ్డ రాంబాబు, మియాపూర్ డివిజన్ నాయకులు, శివాని, యం డి సుల్తానా బేగం, డి నర్సింహా,మధు సూదన్,రజియా బేగం, దేవేందర్, రాములు, శ్రీకాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ములుగు ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):భారత రాజ్యాంగ నిర్మాత, డార్శనికుడు, అణగారిన వర్గాల హక్కులకు మార్గదర్శకుడు, డా . బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిన్న తనం నుండే కుల వ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్త గా ఎదిగారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని, విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగంను తన ఆద్వర్యంలో రచించి దిశ నిర్దేశం చేశారని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములుగు డి.ఎస్పి రవీందర్, ఆర్. ఐ లు స్వామి, వెంకటనారాయణ, తిరుపతి, ఆర్ఎస్ఐలు సంపత్ రావు, కనకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఘనంగా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు



ములుగు ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు మండల ఏజెన్సీ ప్రాంత సర్వాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు ,వివిధ రాజకీయ నాయకులు, ఉద్యోగులు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు పత్తిరి శ్రీధర్ , ఆల్ ఇండియా ఆదివాసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, బాగే రాజు, పంజాల తిరుపతి , గుండెబోయిన మహేందర్ గౌడ్, అప్పాజీ ఐలయ్య , పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు ను కలిసిన డాక్టర్ పోరిక శ్యామల నాయక్



ములుగు ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలొ ఎమ్మెల్యే హరీష్ రావు , ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాసరావులను కలిసి పార్టీ కోసం తను చేసిన సేవలను తెలపగా వచ్చేది మన ప్రభుత్వమే అప్పటివరకు సాధన చేస్తూనే ఉండాలన్నారు. పోరిక శ్యామల నాయక్ మాట్లాడుతూజాగృతి, జన జాగృతి ,చైతన్య కళాయాత్ర 100 రోజుల వంద రోజులు పార్టీ కోసం తిరిగిన సమాచారం హరీష్ రావు కు తెలిపారు. హరీష్ రావు మాట్లాడుతూ వచ్చేది మన ప్రభుత్వమే అప్పటివరకు అందరూ వేచి చూడాలనీ , శ్యామల నాయక్ టీచర్గా చేసిన సేవలను గుర్తు చేయగా అందుకు ఆయనను అభినందించారు.

## న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో డా. బి ఆర్. అంబెడ్కర్ 134వ జయంతి




ములుగు ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహమును సందర్శించి, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ బి ఆర్ అంబెడ్కర్ ఆశయాలు చాలా గొప్పవని, అయన రచించిన రాజ్యాంగం వలనె మనం ఇక్కడ రిజర్వేషన్ తో చదువు కుంటున్నామని, అంబేద్కర్ ఆరోజుల్లో న్యాయవాది గా పనిచేసారని,ఆయన అడుగు జాడల్లో అందరు నడవాలని కోరారు. విద్యాహక్కు చట్టం గురించి ,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి , బాకార్మికుల చట్టాల గురించి, పొక్సో చట్టం గురించి, ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్ ,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇ. ఓదెమ్మ , విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయుడ అంబేద్కర్ ఇదే మీకు జోహార్లు మీ త్యాగం మరువలేము

అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మండల విద్యాశాఖ అధికారి ఇమ్మానుయేలు



కొల్లాపూర్ ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర): ఏప్రిల్ 14 అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కొల్లాపూర్ ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి పి. ఇమ్మానుయేలు ఎం ఆర్ సి సిబ్బందితో కలిసి అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎంఈఓ మాట్లాడుతూ, భారత దేశ సమగ్ర సామాజిక స్వరూపాన్నిఅర్థం చేసుకొని రాజ్యాంగ రచన చేసి,భావి తరాలకు దిశ నిర్దేశం చూపిన దార్శనికుడు అంబేద్కర్ గారు అని భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర, లౌకిక, రాజ్యాంగ వర్ధిల్లడం వెనుక అంబేద్కర్ గారి కృషి ఎంతో ఉందని అన్నారు. ఆయన సేవలను నిరంతరం భారత దేశ ప్రజలు స్మరించుకోవాలని అన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో మండల ఎంఆర్సి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ






శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర): పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఆర్థికవేత్త , న్యాయకోవిందుడు, రాజనీతిజ్ఞుడు, పంపిణీ అంటరానితనం, వివక్షల పై అలుపెరుగని పోరాటం చేసిన ధీశాలి, భారత రాజ్యంగ నిర్మాత ,భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లో గల. డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి పూలమల వేసి ఘనంగా నివాళ్లు అర్పించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగాహొ మాట్లడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి శుభాకాంక్షలు తెలిపి, అదేవిదంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన పటిష్ట రాజ్యాగం వల్లే దేశం సుస్థిరంగా ఉంది అని సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలోనే పయనించాలని, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,భారత రత్న డాక్టర్ అంబేద్కర్ దేశం కోసం ఎంతో కృషి చేశారని, రాజ్యాంగం రాసి నవ భారత నిర్మాణ అధ్యడు అని, ,ఈ రోజు సంక్షేమ పథకాలు ప్రతి పేద ప్రజలకు అందుతున్నావంటే అది బి ర్ అంబెద్కర్ మనకు కలిపించిన హక్కు అని ,దేశ విదేశాలు తిరిగి రాజ్యాంగాని రచించిన మేధావి ,ఆయన ఆశయాలను ,ముందుకు తీసుకుపోయి భవిష్యత్తు తరాలకు తెలియచెయ్యాల్సిందిగా మనఅందరి బాధ్యత అని ఆయన ఆశయాలను సాధిద్దాం అని, అందుకు ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శం ,స్ఫూర్తిదాయకం అని, ఆయన చూపిన బాటలో యువత పయనించాలని నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని . మనం ఎంచుకున్న మార్గం వెంట ఎలాంటి జంకు లేకుండా ముందుకు సాగిపోవాలనేదే భారత రాజ్యాంగ నిర్మాత, సమ సమాజ స్థాపన ఆలోచన ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయమని, ప్రయాణం మొదలుపెడితే లక్ష్య సాధన వరకు వెనుక అడుగు వేయనీయదని అంబేద్కర్ బోధించాడు, ఆ మహనీయుడు చూపిన బాటలోనే ఈరోజు భారతదేశ వ్యవస్థలు నిర్మాణం కావడం దేశ ప్రజలందరికీ గర్వకారణం అని వ్యాఖ్యానించారు. ఇదొక్క మనకే పరిమితం కాలేదు.. ఇతర దేశాలు సైతం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకోవడం నిజంగా మనందరికీ గొప్పతనం అని వివరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కనబరిచిన దార్శనికతతోనే దళిత గిరిజన బహుజన వర్గాలతోపాటు సకల జనులందరికీ ఆర్థిక, సామాజిక న్యాయం, అన్ని రంగాల్లో సమాన న్యాయం అమల్లోకి వచ్చిందన్నారు. ఆయన కృషి ఒక్కటని ఏం చెప్పగలం.. వారికి మనం ఎంత చేసినా తక్కువేనని, ఆయన అత్యున్నత ఆశయాలను అనుసరించేందుకు నిత్యం స్ఫూర్తి పొందాలని , ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో అక్షర బాట పట్టాలని, చదువును ఆయుధంగా మలుచుకొని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని, అప్పుడే ఆ మహనీయుడి ఆశయాలకు సార్ధకత అవుతుంది అన్నారు. అలా మనం ఎదిగినప్పుడే అంబేద్కర్ కు మన నిజమైన నివాళి అర్పించినట్టని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టి యు డబ్ల్యూ జే ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




మిర్యాలగూడ ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర: మాడ్గులపల్లి మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శ షేక్ రసూల్ దర్శనం రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పొదిల నాగరాజు గంట రవి సురేందర్ రాజు చిట్యాల సైదులు పెరుమాళ్ళ శ్రీనివాస్ శ్రవణ్ భరత్ అంజి సైదులు సైదులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## మహనీయుడ అంబేద్కర్ ఇదే మీకు జోహార్లు మీ త్యాగం మరువలేము

### అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మండల విద్యాశాఖ అధికారి ఇమ్మానుయేలు

కొల్లాపూర్ ఏప్రిల్ 14 : (విజన్ ఆంధ్ర): ఏప్రిల్ 14 అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కొల్లాపూర్ ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి పి. ఇమ్మానుయేలు ఎం ఆర్ సి సిబ్బందితో కలిసి అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎంఈఓ మాట్లాడుతూ, భారత దేశ సమగ్ర సామాజిక స్వరూపాన్నిఅర్థం చేసుకొని రాజ్యాంగ రచన చేసి,భావి తరాలకు దిశ నిర్దేశం చూపిన దార్శనికుడు అంబేద్కర్ గారు అని భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర, లౌకిక, రాజ్యాంగ వర్ధిల్లడం వెనుక అంబేద్కర్ గారి కృషి ఎంతో ఉందని అన్నారు. ఆయన సేవలను నిరంతరం భారత దేశ ప్రజలు స్మరించుకోవాలని అన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో మండల ఎంఆర్సి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా డా" బి"ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 14 : భారతరత్న, రాజ్యాంగ ప్రధాత, ప్రపంచమేదావి, డా"బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణ బిజెపి నాయకులు పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు తదనంతరం పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా తరలి వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, మాజీ అధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి, బీసీ మోర్చా పాలకూర రవిగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరి శ్రీధర్, నాయకులు నాప శివ, వాకిటి శ్రీకాంత్,అరవింద్ రెడ్డి, లక్ష్మీ నరసింహ, తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగంపై మతోన్వాదుల కుట్ర ఎం సి పి ఐ యూ పార్టీ



ములుగు ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బిఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా మల్లంపల్లి మండల కేంద్రంలో ఎంసీపీఐయు పార్టీ భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ అంబేద్కరీజం భారత రాజ్యాంగం వర్ధిల్లాలని నినాదాలు చేసినారు. భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం అణగారిన ప్రజలైన బహుజనులకు రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మహా నాయకుడు అని అన్నారు దేశంలో అస్రుశత అంతరానితనము వృద్ధులైన బహుజనుల వెట్టిచాకిరి బానిసత్వం దోపిడి నుండి విముక్తి కల్పించిన రాజ్యాంగం ద్వారా సమానత్వం ఆత్మగౌరవం అసమానతలు లేని ప్రజాస్వామ్యం ఉండాలని డాక్టర్ బాబాసాహెబ్ తన కుటుంబాన్ని పక్కన పెట్టి దేశ ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోసిన గొప్ప మేధావి అన్నారు. బిజెపి ప్రభుత్వం మోడీ, అమిత్ షా భారత రాజ్యాంగాన్ని కూలగొట్టాలని కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నారని , పార్లమెంటులో అమిత్ షా మాట్లాడిన తీరు అంబేద్కర్ అంబేద్కర్ అనడానికి అంటే దేవుని మొక్కుతే స్వర్గం పోతారని, భారత ప్రజలు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని మతోన్వాద కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, జక్కుల ఐలన్న, మాతంగి కుమారస్వామి, వద్లూరి వెంకన్న, మాతంగి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కి ఘన నివాళి...

**దళిత పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి....**

**అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి...**

**అంటరానితనాన్ని రూపుమాపిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.....**

**బానోత్ రవి చందర్**





ములుగు ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రవిచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత పక్షపాతిగా కొనసాగుతున్నారని, అంటరానితనాన్ని రూపుమాపిన మహావ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కులాలకు మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని రూపొందించి అన్ని వర్గాల వారికి సమానత్వం ఉండే విధంగా రాజ్యాంగంలో పొందుపరిచారని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. దళితుల కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేమని, దళితుల వెనుకబడుతనాన్ని రూపుమాపేందుకు పట్టుబట్టిన విక్రమార్కుల కృషి చేశారని అన్నారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు (స్థానిక సంస్థల )కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ కార్యక్రమంలో కలెక్టర్ కచ్చితంగా పాల్గొంటారని అనుకున్నప్పటికీ నేడు హైదరాబాద్లో జరిగిన సమావేశానికి హాజరు కావలసి ఉండగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, దళిత సంఘాల నాయకులు చెప్పిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి త్యాగం ఎన్నటికీ మరువలేమని, నేటి విద్యార్థులు యువత ఆయన గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు. దేశంలో గొప్ప నాయకుల కృషిని వారి మరణ అనంతరమే విగ్రహాలు ఏర్పాటు చేస్తారని, అంబేద్కర్ బతికుండగానే ఆయన చేసిన సేవలను గుర్తించి 1950లోనే విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. అంబేద్కర్ ఏర్పాటు చేసుకున్న లైబ్రరీలో 50 వేల పుస్తకాలను పొందు పరచుకొని వాటిని పఠనం చేశారని, వీధిలైట్ల మధ్య విద్యాభ్యాసం చేసి గొప్ప వ్యక్తిగా ఎదిగారని కొనియాడారు. తక్కువ సమయంలోనే ఉన్నత చదువు చదివి లండన్ ఎకనామిక్ పట్టాను పొందారని, విద్య నేర్చుకోవడం ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.చదువు నేర్చుకోవడంలో విద్యార్థులు నిర్లక్ష్యం వాయించవద్దని, విద్యతోనే తలరాతలు మారుతాయి అని అన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా గ్రంధాల చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా అదనపు ( స్థానిక సంస్థల ) కలెక్టర్ ఏం సంపత్ రావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి లక్ష్మణ్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, దళిత సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులతో కలిసి పూలమాల వేశారు. బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల వెల్ఫేర్ అధికారి ఎస్ లక్ష్మణ్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి , డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజ్‌కుమార్ , జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యులు జన్ను రవి, చుంచు రవి, మహేష్ నాయక్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క బిక్షపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగుపైడి, నెమలి నరసయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బురి సతీష్,మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ప్రధాన కార్యదర్శి నూనె రాములు, తెలంగాణ నిరుపేదల సంక్షేమ సొసైటీ నాయకులు కొట్టేపాక ప్రభాకర్, మేడిపల్లి శ్యాము ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ, చిందు హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు హైమద్ పాషా, సిపిఐ నాయకులు జంపాల రవీందర్, సారంగపాణి రజక హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, బీసీ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి,అంబేద్కర్ వాదులు వివిధ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం, ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు.

రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రి అయిన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, జిల్లా పరిషత్ సెంటర్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాలుగా.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు, రాజ్యాంగ పరిరక్షణకు కేవలం కాంగ్రెస్సే కృషి చేస్తోంది. బీజేపీ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాతను కించపరిచారు. రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి చిన్నచూపుతో వ్యవహరించారు.

ఇంకా.. ఎన్ని ఆర్టికళ్లు మారుస్తారు..?

ఇప్పటికే ఆర్టికల్ 83, 85, 172, 174 మార్చారు. ఆర్టికల్ 356 కూడా మార్చేసి.. పూర్తిగా రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు.

గొప్ప ప్రజాస్వామ్యం, గణతంత్ర, లౌకిక రాజ్యాంగా మన దేశం వికసించడంలో అంబేద్కర్ కృషి ఎనలేనిది. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు.. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో ముమ్మరంగా పోరాడుదాం.

## నష్టపోయిన రైతులును ఆదుకోవాలి మడుపల్లి గోపాలరావు

మధిర ఆర్ సి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) : మధిర మండలం మల్లారం గ్రామంలో తుఫాన్ కారణంగా తడిసిపోయిన మిర్చి కల్లాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తుఫాన్ నష్టాన్ని అంచనా వేయాలని రైతులను తక్షణం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధరలు తక్కువగా ఉండటం వల్ల మిర్చి రైతులు ఇప్పటికే తీవ్రంగా నష్టపోయారని మూలిగే నక్క పై తాటికాయ పడ్డట్లు తుఫాన్ మరింత దెబ్బతీసిందని అన్నారు. మిర్చి మామిడి మొక్కజొన్న పెసర వరి రైతులను తుఫాన్ తీవ్రంగా నష్టపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర రావు షేక్ ఉద్దండు సాహెబ్ చావ వంశీకృష్ణ వెంకటేశ్వరరావు మచ్చ అప్పారావు కొంగర విశ్వేశ్వరరావు సంపసల గోపాలరావు మచ్చ రామారావు కొంగర రాంబాబు కొంగర రంగా పారుపల్లి వెంకటేశ్వరరావు ఎర్ర నాగుల వెంకటేశ్వర్లు నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 : పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఆర్థికవేత్త , న్యాయకోవిందుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం, వివక్షల పై అలుపెరుగని పోరాటం చేసిన ధీశాలి, భారత రాజ్యంగ నిర్మాత ,భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షా పుల్లర్స్ ( RP) కాలనీ గల డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి పూలమల వేసి ఘనంగా నివాళ్లు అర్పించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగాహొ మాట్లడుతూ శ్రీ డా. బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి శుభాకాంక్షలు తెలిపి, అదేవిదంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన పటిష్ట రాజ్యాగం వల్లే దేశం సుస్థిరంగా ఉంది అని సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలోనే పయనించాలని, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,భారత రత్న డాక్టర్ అంబేద్కర్ దేశం కోసం ఎంతో కృషి చేశారని, రాజ్యాంగం రాసి నవ భారత నిర్మాణ అధ్యుడు అని, ,ఈ రోజు సంక్షేమ పథకాలు ప్రతి పేద ప్రజలకు అందుతున్నావంటే అది బి ర్‌హొఅంబెద్కర్‌హొ మనకు కలిపించిన హక్కు అని ,దేశ విదేశాలు తిరిగి రాజ్యాంగాని రచించిన మేధావి ,ఆయన ఆశయాలను ,ముందుకు తీసుకుపోయి భవిష్యత్తు తరాలకు తెలియచెయ్యాల్సిందిగా మనఅందరి బాధ్యత అని ఆయన ఆశయాలను సాధిద్దాం అని, అందుకు ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శం ,స్ఫూర్తిదాయకం అని, ఆయన చూపిన బాటలో యువత పయనించాలని నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు. మనం ఎంచుకున్న మార్గం వెంట ఎలాంటి జంకు లేకుండా ముందుకు సాగిపోవాలనేదే భారత రాజ్యాంగ నిర్మాత, సమ సమాజ స్థాపన ఆలోచన ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయమని, ప్రయాణం మొదలుపెడితే లక్ష్య సాధన వరకు వెనుక అడుగు వేయనీయదని అంబేద్కర్ బోధించాడు, ఆ మహనీయుడు చూపిన బాటలోనే ఈరోజు భారతదేశ వ్యవస్థలు నిర్మాణం కావడం దేశ ప్రజలందరికీ గర్వకారణం అని వ్యాఖ్యానించారు. ఇదొక్క మనకే పరిమితం కాలేదు.. ఇతర దేశాలు సైతం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకోవడం నిజంగా మనందరికీ గొప్పతనం అని వివరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కనబరిచిన దార్శనికతతోనే దళిత గిరిజన బహుజన వర్గాలతోపాటు సకల జనులందరికీ ఆర్థిక, సామాజిక న్యాయం, అన్ని రంగాల్లో సమాన న్యాయం అమల్లోకి వచ్చిందన్నారు. ఆయన కృషి ఒక్కటని ఏం చెప్పగలం.. వారికి మనం ఎంత చేసినా తక్కువేనని, ఆయన అత్యున్నత ఆశయాలను అనుసరించేందుకు నిత్యం స్ఫూర్తి పొందాలని , ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో అక్షర బాట పట్టాలని, చదువును ఆయుధంగా మలుచుకొని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని, అప్పుడే ఆ మహనీయుడి ఆశయాలకు సార్థకత అవుతుంది అన్నారు. అలా మనం ఎదిగినప్పుడే అంబేద్కర్ కు మన నిజమైన నివాళి అర్పించినట్టని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, ఫోన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శ బాలవిహార్ ఉన్నత పాఠశాల ములుగు 2007-2008 పూర్వ విద్యార్థుల సమ్మేళనం..




ములుగు ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఆదర్శ బాలవిహార్ 2007 – 2008 విద్యార్థుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం వెంకటపురం మండల జవహర్ నగర్ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది .ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గురువులైనటువంటి ప్రధానాచార్యులు సూర్యదేవర ఆనందం – రాణి ఆచార్యుల దంపతులకు వారికి విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులు అందరికీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు మాట్లాడుతూ గురు శిష్య పరంపర సమాజంలో అభివృద్ధికి పాటుపడాలని పూర్వ విద్యార్థులు కలిసిమెలిసి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అని తెలిపారు . 17 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకోవడం చాలా ఆనందకరమని ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇంతటి చక్కటి విద్యార్థినులు నేర్పిన మా పాఠశాలను ఉపాధ్యాయులను మేమేనాటికి మరువలేమని నేటి సమాజానికి ఇటువంటి విద్యాసంస్థల ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు . ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు తమ తమ యొక్క చిన్ననాటి గుర్తులు జ్ఞాపకాలు తెచ్చుకుని చాలా ఆనందం వ్యక్తం వ్యక్తం చేశారు .

ప్రధాన ఉపాధ్యాయులు ఆచార్యులు ఎంతో వినయ సంస్కారంతో నేర్పిన విద్య తమకు అందిందని అన్నారు విద్యార్థి దశలోనే విద్యార్థి ఎదుగుదల ఉంటుందని ఆ ఎదుగుదల విద్యాబుద్ధులపై ఆధారపడి ఉంటుందని , సంస్కృతి సంప్రదాయాలతో కూడిన విద్యను ఆదర్శ బాలవిహార్ నుండి నేర్చుకుందామని , చిన్ననాటి విద్యార్థులను ఉపాధ్యాయులు పడుతుంటే ఆ క్షణం ఈరోజు గుర్తుతెచ్చుకొని ఉత్సాహంగా ఆనందంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి తన ఎదుగుదలకే కాకుండా తోటి సమాజానికి ఉపయోగకరమైన ఆలోచన విధానాన్ని ఆదర్శ బాలవిహార్లో నేర్చుకుందామని , ఆ స్కూల్లో చదువుకున్న ప్రతి విద్యార్థులు కూడా సొంత ఆలోచనతో ముందుకెళ్లి ఉన్నతమైన శిఖరాలను అవరోధించారనీ, బంధవ్యాలు బంధుత్వాలపై విద్యార్థిని విద్యార్థులు జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శిల్ప, ప్రవంతి ,శీలమంతుడు తేజేశ్వర్ ,కొత్త సురేందర్, ఇమ్మడి రాకేష్, విజయ్, భరత్, చల్లా రాము, ఎస్.కె మంజూరు పాషా ,ఖయ్యూం, ప్రభాకర్, బీఎస్వీఎన్ శివకుమార్ , ఇమ్రాన్ అనిల్, కిరీటి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం : దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్

దేవరకద్ర ( విజన్ ఆంధ) భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాల్లో పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, అనంతరం నిర్వహించిన సభలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, అంబేద్కర్ అందరివ్యక్తి అని. అన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ రాజ్యాంగం రచించారని.. రాజ్యాంగాన్ని మార్చాలని కొందరు చూస్తున్నారని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి తో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని అన్నారు, అందులో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచ మేధావిగా పేరుగాంచిన అంబేద్కర్ గారిని దూరం చేయాలని ఎన్ని కుట్రలు చేసినా అవి ఫలించవని.. రాజ్యాంగం ప్రకారమే భారతదేశం ముందుకు పోతుందని అన్నారు. తదనంతరం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

# వరంగల్ ప్రెస్ క్లబ్ లో డాక్టర్ బి .ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ):గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు ఘననివాళి. భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో వారి చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. మహనీయుని ఆశయ సాధనకై పునరాంకితమవుతామని ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షుడు బొడిగె శ్రీను, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, రాంచందర్, తోట తిరుమల్, సాయి ప్రదీప్, దయాకర్, శనిగరపు శోభన్ బాబు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలి...



సూర్యాపేట ఏప్రిల్ 14:(విజన్ ఆంధ్ర): అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పట్టణ సీఐ వీర రాఘవులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరవోలు విక్రమ్ రెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఖమ్మం ఎక్స్ రోడ్ వద్ద అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఈద ప్రవీణ్, పిడమర్తి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ చేసి మాట్లాడారు .భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని, దేశానికి దశ, దిశను నిర్ధేశించిన ప్రపంచ మేధావి అని కొనియాడారు. భారతరాజ్యాంగాన్ని తన భుజస్కందాలపై వేసుకుని తయారుచేశారని, భారత రాజ్యాంగం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం,మైకెల్ శ్రీను,జానపాటి నరి, నరసింహ, ఈద కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంటరాని వాళ్ళ బానిస సంకెళ్లను బద్దలు కొట్టిన ఒక అపూర్వ వ్యక్తి డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్

**జటప్రోలు అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న,మంత్రి జూపల్లి**

**త్వరలోనే కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న ప్రతి గ్రామానికి ఒక గ్రంథాలయాన్ని నిర్మించి అందులో దేశభక్తి నాయకుల పుస్తకాలు ఉంచుతాం ,, మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మహాద్ చెరువు పోరాటం, మనుస్మృతి ని దహనం చేసిన ఏకైక వ్యక్తి డాక్టర్ భీమ్రావు అంబేద్కర్**

**విద్యా విప్లవం కోసం కళాశాలలను స్థాపించాడు**

కొల్లాపూర్ ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న అన్ని మండల కేంద్రాల్లో గ్రామాల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను అలాగే పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న జటప్రోలు గ్రామంలో గ్రామ యువకులు గ్రామానికి చెందిన ఉద్యోగులు అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు హాజరై తన ప్రధాన అనుచరుడు ఎక్స్ ఎన్ పి పి గోవిందు గౌడ్ తో వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, అతి త్వరలోనే ప్రభుత్వ సహకారంతో కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో గ్రంథాలయాల నిర్మించి అందులో దేశభక్తి నాయకులకు చెందిన పుస్తకాలను ఏర్పాటు చేస్తానని, అలాగే విద్యార్థుల ఆటల కోసం ప్రత్యేక నిధులను మంజూరు చేయిస్తానని, అందుకు ప్రతి ఒక్కరు అంబేద్కర్ లా కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని , ఆయన విగ్రహాలకు దండలు వేసే కంటే ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చదువుకొని ఉద్యోగాలు సాధించాలని యువతకు సూచనలు చేశారు. అనంతరం అంబేద్కర్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు జటప్రోలు గ్రామ పంచాయతీకి చెందిన 8 మంది పారిశుధ్య కార్మికులను అలాగే ప్రైవేటు కరెంటు వీధుల్లో ఉన్న గంగుల నాగరాజును మాజీ వార్డ్ మెంబర్లు ఎద్దుల బొజ్జన్న కృష్ణయ్య ఈశ్వరయ్య లను శాలువాతో సత్కరించారు. తర్వాత కేక్ కట్ చేసి అంబేద్కర్ కు జోహార్లు తెలిపారు. జటప్రోలు గ్రామం యువకులు అంబేద్కర్ చిత్రపటంతో గ్రామంలో ర్యాలీని నిర్వహించారు ,ర్యాలీలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అభిమానులు మాట్లాడుతూ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధునిక భారతదేశ నిర్మాత భారత సమాజాన్ని సమూలంగా ప్రజా సమీకరించిన ఏకైక గొప్ప సాంఘిక విప్లవకారుడు, విద్యావేత్త, మేధావి, మన దేశ రాజ్యాంగ రూపకర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్



ఆయన పూర్తి పేరు భీమ్రావు రాంజీ అంబేద్కర్, ప్రపంచం గర్వించదగిన సామాజిక విప్లవకారుడు అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891లో మధ్యప్రదేశ్ లోని ఇండోర్ ప్రాంతంలోని మౌ " అనే గ్రామంలో బీమా భాయ్ రాంజీ మాలోజి సక్పల్ లకు జన్మించారు అని. ఆయన స్వస్థలం మహారాష్ట్రలో రత్నగిరి జిల్లాకు చెందిన అంబావాడే గ్రామం, సంసారం పెద్దది కావడంతో అంబేద్కర్ కుటుంబం తీవ్రమైన పేదరికం ఎదుర్కొంది అని ఆయన ఆరేళ్ల వయసులో తల్లి బీమా బై (1854 –1896)లో మరణించింది ,వారికి కలిగిన 14వ సంతానంలో అంబేద్కర్ ఆఖరివాడు. అంబేద్కర్ ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లి చదువుకున్నాడు అని. ఆయన భారత దేశ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారు అని వాళ్ళ అన్నారు, అలాగే అంబేద్కర్ ముక్ నాయక్ అనే పత్రికను స్థాపించాడు అని, చదువుకు సహాయం చేసిన వ్యక్తిపై మొదటి ఉపన్యాసం సాహూ మహారాజు ప్రశంసం పొందాడు,

భారతదేశ ప్రజలకు ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచాడు, అవి

1) సమానత్వపు హక్కు (ఆర్టికల్ 14 నుండి 18 వరకు) 2) స్వేచ్ఛ హక్కు ,ఆర్టికల్ 19 నుండి 22 వరకు తెలుసుకోవచ్చు 3) దోపిడిని వ్యతిరేకించే హక్కు ఆర్టికల్ 23 నుండి 24 వరకు తెలుసుకోవచ్చు 4)



మత స్వాతంత్రపు హక్కు ఆర్టికల్ 25 నుండి28 వరకు తెలుసుకోవచ్చు, 5) సాంస్కృతిక మరియు విద్యా హక్కు ఆర్టికల్ 29 నుండి 30 వరకు చదువుకొని తెలుసుకోవచ్చు, 6) రాజ్యాంగ పరిహార హక్కు ఆర్టికల్ 30 నుండి 32 వరకు రాజ్యాంగంలో చదివి తెలుసుకోవచ్చు. ఇలాంటి ఎన్నో ప్రగతిశీలమైన ప్రజాస్వామ్య బద్ధమైన అంశాలను ముందుచూపుతో రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచారు. నేటి కేంద్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో నిజాయితీతో రాజ్యాంగాన్ని అమలు చేస్తే ప్రపంచ దేశాల్లో మన దేశం అగ్రగామి అవుతుంది. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చూపిన న్యాయపరమైన మేధస్సు అవిశ్రాంత కృషి, సుమిషిత నైపుణ్యం అంకితభావం ఆధునిక భావాలు అద్భుత నైపుణ్యాన్ని చూసి నాటి జాతీయ అంతర్జాతీయ సమాజం భారత రాజ్యాంగ పితాగా ఆయనను ఎంతో కీర్తించింది. అలాగే ఆయన కొన్ని ముఖ్య సూక్తి పదాల ద్వారా భారత దేశ ప్రజలను చైతన్యం చేశారు, అవి కులం పునాదుల మీద దేనిని సాధించలేం, ఒక జాతిని కానీ ఒక నీతిని కానీ నిర్మించలేదు అన్నాడు . అంబేద్కర్ అలాగే మీ బానిసత్వం మీరే పోగొట్టుకోవాలి దేవుని మీద కానీ మహానుభావుల మీద కానీ ఎవరు ఆధార పడవద్దు, నేను నా దేశం ఈ జన్మించిన నాదేశం ఈ ముఖ్యమైనది అన్నాడు. పౌరుని నైతికత అభివృద్దే నిజమైన దేశ అభివృద్ధి అని, మూఢవిశ్వాసాలను హేతువాదానికి నిలబడని వాదనలను విశ్వసించ కూడదు అని, విద్య ద్వారా జీవితంలో నిజమైన విలువలు వస్తాయి, అందుకు ప్రతి ఒక్కరు సమయం వృధా చేయకుండా చక్కగా చదువుకోవాలని వాళ్లు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల ఎక్స్ ఎంపీపీ గోవింద్ గౌడ్, మాజీ సర్పంచ్ ఎస్కే కాజా, బంగారు వెంకటస్వామి, పెంట్లవెల్లి ఎస్ఐ రామన్ గౌడ్ , సిపిఎం పార్టీ సభ్యుడు ఈశ్వర్ ,హెల్పర్ గోపాల్, గుండం తిరుపతయ్య, మునగల చంద్రమోహన్ , నాగిరెడ్డి , ఎస్, శ్రీనివాసులు ,జటప్రోలు గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు,యువకులు, ప్రజలు ఇతర గ్రామాల వ్యక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా సాగిన 108 నిమిషాల,108 కీర్తనల, 108 కళాకారుల నాట్య ప్రదర్శన





హైదరాబాద్ ఏప్రిల్ 2025 ( ఆకెళ్ళ విశ్వనాథ్ ) :తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో హైదరాబాద్ కు చెందిన కార్యక్రమ నిర్వాహకులు, సాంస్కృతిక సంస్థలు, మై 3 డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు ప్రఖ్యాత నాట్య గురువు రమణి నాయుడు, ఓం మ్యూజిక్ డ్యాన్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు ప్రముఖ నాట్య గురువు రమాదేవి అలాగే ఎస్.ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్, మానస వీణ ఆధ్వర్యంలో శనివారం నాడు రవీంద్రభారతిలో నిర్వచిన "108 నిమిషాల్లో 108 పాటలు, అన్నమయ్య కీర్తనలకు 108 మంది కళాకారులు నేత్రపర్వంగా నృత్యాలను ప్రదర్శించడం ద్వారా అద్భుతమైన ఘనత సాధించారు. నేత్రపర్వంగా సాగిన ఈ నాట్య వైభవం కార్యక్రమం ప్రేక్షకులు ఎంతగానో ఆకట్టుకుంది అలాగే ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి నమోదు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కో- ఆర్డినేటర్ డాక్టర్. బింగి నరేందర్ గౌడ్ హాజరై, రికార్డ్ జడ్జిగా స్వయంగా కార్యక్రమాన్ని చూసి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ గా ధ్రువీకరించిచారు. ఈ సందర్భంగా బింగి నరేందర్ గౌడ్ "వండర్ బుక్ ఆఫ్ రికార్డ్" మెడల్స్ లను ప్రశంశా పత్రాలను చిన్నారులకు, నాట్య గురువులకు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా డాక్టర్. వి. అరుణ సుబ్బారావు, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, మయూరి రాధ మయూరి ఆర్ట్స్, గౌరవ అతిథిగా జి. సుమలత పాల్గొని, తమ నృత్యాలతో కనువిందు చేసిన చిన్నారులను, నాట్య గురువులు రమణి నాయుడు, రమాదేవి లకు శుభాకాంక్షలు అందజేసి ప్రశంశించారు.




# మహిళల ఆరోగ్య సంరక్షణలో రోబోటిక్ సాంకేతికత కీలక పాత్ర

**-ఇరవై విజయవంతమైన శస్త్రచికిత్సలు నిర్వహించిన డాక్టర్ మంజుల అనగాని**

హైదరాబాద్, ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) : మహిళల ఆరోగ్య సంరక్షణలో అత్యాధునిక రోబోటిక్ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని పద్మశ్రీ అవార్డు పొందిన డాక్టర్ మంజుల అనగాని అన్నారు. క్లినికల్ డైరెక్టర్, రోబోటిక్ గైనకాలజిస్ట్, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్, కేర్ వత్సల్య, బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్ లోని ఉమెన్ అండ్ చైల్డ్ ఇన్స్టిట్యూట్ లో హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ ఉపయోగించి ఆమె ఇరవై విజయవంతమైన శస్త్రచికిత్సలు చేశారు. ఇది మహిళల ఆరోగ్య సంరక్షణ శస్త్రచికిత్సలో ఒక పెద్ద మార్పు అన్నారు. గతంలో సంప్రదాయ పద్ధతులతో జరిగే ఆపరేషన్లు ఇప్పుడు రోబోటిక్ సాంకేతికతతో ఎక్కువ ఖచ్చితత, భద్రత, తక్కువ సమస్యలతో జరుగుతున్నాయన్నారు. ఈ విధానం ముఖ్యంగా తీవ్రమైన ఎండోమెట్రియోసిస్, ఫైబ్రాయిడ్స్, కాన్సర్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో చాలా ఉపయోగకరంగా ఉందన్నారు. హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ ద్వారా శస్త్రచికిత్సలు అధిక స్పష్టతతో తక్కువ రక్త నష్టంతో రోగికి తక్కువ నొప్పి కలిగే విధంగా చేయవచ్చన్నారు.



# మహనీయులను అగౌరవ పరచడం మంచిది కాదు

**కేసీఆర్ గారిపై అక్కసుతోనే సీఎం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించలేదు**

**125 అడుగల అంబేద్కర్ విగ్రహం మొదటి అంతస్తుకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు**

**అంబేద్కర్ జయంతి రోజున దళితులపై ఇంతటి కర్కశత్వమా.. ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం**

**రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుందా.. రేవంత్ రెడ్డి రాజ్యాంగం నడుస్తుందా**

**దళితుల బట్టలు విప్పి అరెస్టు చేసేంత ధైర్యం పోలీసులకు ఎవరిచ్చారు? ఎవరి దన్ను చూసుకొని పోలీసులు విర్రవీగుతున్నారు - ఎమ్మెల్సీ కవిత ధ్వజం**

**ఎమ్మెల్సీ కవితతో బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్ భేటీ**

హైదరాబాద్ ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర ): మహనీయులను అగౌరవ పరచడం ఏమాత్రం మంచిది కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహానికి బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ యాదవ్ మండల్, ఇతర నాయకులతో కలిసి ఆమె నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కేసీఆర్ గారి మీద అక్కసుతోనే ముఖ్యమంత్రి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి నివాళులర్పించలేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ గారి ఆనవాళ్లు చెరిపేస్తానని ముఖ్యమంత్రి చెప్పారు.. అందుకే ఆయన విగ్రహం వద్దకు రాలేదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదన్న విషయం ముఖ్యమంత్రి గమనంలోకి తీసుకొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయాలని కేసీఆర్ ప్రభుత్వంలో అడుగులు వేశామన్నారు. అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నగరం నడిబొడ్డున కేసీఆర్ గారి ప్రభుత్వం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయించిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించలేదని, ముఖ్యమంత్రి, మంత్రులు అంబేద్కర్ విగ్రహానికి దండ వేయకుండా ఆయనను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మహనీయుడు విగ్రహం వద్ద లైట్లు కూడా వేయకుండా చీకట్లో మగ్గేలా చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం తీరును ప్రజాస్వామికవాదులంతా తప్పుబట్టిన తర్వాత ఈరోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా కేబినెట్ మంత్రులంతా వచ్చి దండవేయడాన్ని హర్షిస్తున్నామని అన్నారు.

పోలీసుల అత్యుత్సాహం



125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించకుండా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. విగ్రహం మొదటి అంతస్తులోకి వెళ్లి నివాళులర్పిస్తామని నాయకులు చెప్పినా పోలీసులు అనుమతించలేదు. మొదటి అంతస్తులోకి వెళ్లేందుకు అనుమతి లేదని అడ్డు తగిలారు. దీంతో ఎమ్మెల్సీ కవిత సహా నాయకులంతా గ్రౌండ్ ఫ్లోర్ లో బైఠాయించి జై భీమ్ నినాదాలు చేశారు. అనంతరం మొదటి అంతస్తులోకి వెళ్లి నివాళుర్పించేందుకు పోలీసులు అనుమతించారు.

తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ భిక్ష

తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు మనమందరం నిలబడి ఉన్నామంటే అది కేవలం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భిక్ష అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఖైరతాబాద్ లోని బడా గణేశ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒక ప్రాంతం జనాభా తక్కువగా ఉన్నా ఆ ప్రాంత ప్రజల కోరిక న్యాయబద్ధమైతే చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు ఆ రాష్ట్ర అసెంబ్లీతో పని లేకుండా పార్లమెంట్ లో బిల్లు పాస్ అయితే రాష్ట్రం ఏర్పాటు చేయొచ్చని ఆయన ఆర్టికల్ -3లో పొందు పరిచారని గుర్తు చేశారు. అంబేద్కర్ పొందు పరిచిన ఆ క్లాజు లేకుండా ఏ నాటికి కూడా ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణ ప్రత్యేక వేరు కాకుండేనని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అయిన కొద్దికాలానికే దేశంలోనే నంబర్ వన్ గా నిలబడ్డామని తెలిపారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధిలో మనమందరం భాగస్వాములం అవుదామని పిలుపునిచ్చారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేసుకున్నామని.. ఆయన మనవడు ప్రకాశ్ అంబేద్కర్ ను అతిథిగా పిలిచి ఆ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ రోజు ఓబీసీ రిజర్వేషన్లు అమలవుతున్నాయంటే అందుకు కారణం బీపీ మండల్ అని, ఆయన మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్ ఈ రోజు మన కార్యక్రమంలో అతిథిగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు.

అంబేద్కర్ ది ఉక్కు సంకల్పం

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ది ఉక్కు సంకల్పమని అన్నారు. ఆయనను ఎన్ని కష్టాలకు గురి చేసినా వెనక్కి తగ్గలేదని.. విదేశాలకు వెళ్లి ఉన్నత ఉద్యోగం చేస్తూ వివక్ష లేకుండా మహరాజులా బతికే అవకాశమున్నా వెళ్లలేదన్నారు. తాను ఒక్కడిని పక్కకు జరిగితే తన జాతి ప్రజలపై



జరుగుతోన్న వివక్ష, అణచివేత కొనసాగుతూనే ఉంటుందని.. వాటిని తొలగించాలన్న ఉక్కు సంకల్పంతో పని చేసిన మహనీయుడు ఆయన అని కొనియాడారు. అంబేద్కర్ ఒక్క దళితులకు మాత్రమే దేవుడు కాదని ఓబీసీలు, మహిళల హక్కుల కోసం పాటు పడ్డ మహావ్యక్తి అన్నారు. మానవ హక్కుల కోసం పోరాడిన గొప్ప మనిషి అన్నారు. భారత రాజ్యాంగం రాసే క్రమంలో ఆయన గురించి అనేక మంది అనేక రకాలుగా మాట్లాడారని.. ఆ రోజు మన దేశంలో అంబేద్కర్ కన్నా ఎక్కువ చదువుకున్న, లోకజ్ఞానం, ప్రపంచ జ్ఞానం తెలిపిన వ్యక్తి ఇంకొకరు లేకుండేనని గుర్తు చేశారు. అందుకే ఆయనకు డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అవకాశం ఇచ్చారని.. దానికి ఆయన న్యాయం చేసి ప్రపంచంలోనే లోతైన రాజ్యాంగాన్ని మన దేశానికి అందించారని తెలిపారు.

కవితతో బీపీ మండల మనవడి భేటీ

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో మండల్ కమిషన్ చైర్మన్ బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ యాదవ్ మండల్ భేటీ అయ్యారు. సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని కవిత నివాసంలో ఆమెతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. బీసీ ఉద్యమంపై ఇద్దరు చర్చించారు. బీసీల కోసం కవిత చేస్తున్న కృషిని సూరజ్ మండల్ కొనియాడారు. కవిత పోరాటానికి ఆయన మద్దతు ప్రకటించారు. చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ల కోసం ఎమ్మెల్సీ కవిత చేసిన కృషిని అభినందించారు. అనంతరం సూరజ్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత జీవేకే ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అంబేద్కర్ జయంతి రోజున దళితులపై ఇంతటి కర్కశత్వమా

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున దళితులపై ఇంతటి కర్కశత్వమా అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా దళితులను బట్టలు విప్పి కొట్టేంత ధైర్యం పోలీసులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఎవరి దన్ను చూసుకొని పోలీసులు విర్రవీగుతున్నారని నిలదీశారు. రాష్ట్రంలో అమలవుతున్నది అంబేద్కర్ రాజ్యాంగమా.. అనుముల రేవంత్ రెడ్డి రాజ్యాంగమా అని ప్రశ్నించారు. దళితులను అవమానించడమే ప్రజా పాలనా అన్నారు. లింగంపేట మండలంలో ఫ్లెక్సీల విషయంలో పోలీసులు దళితుల సాగించిన దమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. దళితులను బట్టలు విప్పి మరి అరెస్టు చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు పాల్పడిన పోలీసులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. దళితులపై సాగించిన దమనకాండకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలన్నారు.

## శ్రీరంగపూర్ మండల అధ్యక్షునిగా ధర్మేంద్ర సాగర్



వనపర్తి జిల్లా ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆదేశాల మేరకు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని సాగర కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంతకు ముందు అధ్యక్షుడిగా పనిచేసిన గౌనికాడి నాగరాజు యాదవ్ ని మండల గౌరవ అధ్యక్షునిగా, అస్కని రమేష్ ని మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతామన్నారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని వారు తెలిపారు. డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నూతన అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రామన్ గౌడ్, గుంటి రవి సాగర్, కురుమూర్తి, రాజేష్, రవి నాయుడు, ప్రవీణ్ గౌడ్, సుమన్, బీసన్న, రమేష్ గౌడ్ వెంకటేష్ నాయుడు, పాల్గొన్నారు.

## ఉగాది విశిష్టసేవ పురస్కారాలు-25 ప్రదానం



హైదరాబాద్, ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) : శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది వేడుకలు ఉగాది ఆదర్శ దంపతుల పురస్కారాలు, ఉగాది విశిష్ట సేవా పురస్కారాలను యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూర్ ఆధ్వర్యంలో రామనాదం పరమేశ్వరరావు అధ్యక్షతన అబిడ్స్ గన్ ఫౌండ్రీలోని ఎస్.బి.ఐ బిల్డింగ్ లోని మీటింగ్ హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మధ్యప్రదేశ్, పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉగాది విశిష్ట పురస్కారం-25ను వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె.రాజగోపాల్ రెడ్డిని సన్మానించి అందజేశారు. భారత యూనిస్కో క్లబ్ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగేష్ కుల శ్రేష్ట, భారత శరీర అవయవ దాతల సంఘం అధ్యక్షురాలు సీతామాలక్ష్మి, టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఓయూ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ డా.ఆనంద్ వందన సమర్పణ చేశారు. సూర్య రాంగోపాల్ రెడ్డిని ఆరెకటిక సంఘం నాయకుడు సూర్య వంశీ ఘనంగా సన్మానించారు.



చైతన్యపురి కార్పోరేటర్ రంగా నరసింహ గుప్తా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి దృశ్యం



బి.యన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి.



ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

గజ్వేల్, 14 ఏప్రిల్ 2025 (విజన్ ఆంధ్ర) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం గజ్వేల్ పట్టణంలో స్తానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన సర్పంచ్ ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి, టిపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వారు చూపిన బాట అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, ఇక్బాల్, రాజ శేఖర్ రెడ్డి, ఉప్పల ప్రవీణ్, జానీ, రవి గౌడ్, కప్ప భాస్కర్,సమీర్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్, విష్ణు వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోని అట్టడుగు వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్: మధుయాష్కీ గౌడ్

**- రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిది**

**- మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర...**

ఎల్బీనగర్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ పరిరక్షణ కోసమై ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కార్యాలయం సమీపంలోని పలు వీధులలో పాదయాత్ర చేపట్టి మహాత్మా గాంధీ ఆలోచనల కొనసాగింపు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షణ ఆవశ్యకతలను వివరించారు. అనంతరం భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హయత్ నగర్ చౌరస్తా, అన్మగల్ హయత్ నగర్, కొత్తపేట ఓల్డ్ విలేజ్ లలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మధు యాష్కీ గౌడ్ హాజరై అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్మగల్ హయత్ నగర్ లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొత్తపేటలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం అందించిన మహాత్మా గాంధీ ఆశయాలను స్ఫూర్తిని ముందు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదంలో పడిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందన్నారు. రాజ్యాంగ రచనతో అంబేద్కర్ అట్టడుగు వర్గాలకు సమాన హక్కులు కల్పించారని, కానీ భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాలరాయాలని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచే చర్యలు చేపడుతుందని



విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్న ప్రధాన లక్ష్యంతో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , రాహుల్ గాంధీ లు దేశవ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను నిర్వహించేందుకు పిలుపునిచ్చారన్నారు. అట్టడుగు వర్గాల వారికి ఓటు హక్కుతో పాటు అన్ని రంగాల్లోనూ సమానహక్కు కల్పించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నూతన వక్ఫ్ చట్టాన్ని తీసుకువచ్చి ఏ విధంగా రాజ్యాంగ ఉల్లంఘన కార్యక్రమాలు చేపడుతున్నారో తెలుస్తుందన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే, మహాత్మా గాంధీ , అంబేద్కర్ ఆలోచనల మేరకే రాహుల్ గాంధీ దేశంలో ఉన్న 90 శాతం మంది పేద వర్గాలకు.. సంపద, వనరుల్లో వాటా దక్కాలన్న లక్ష్యంతో దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలన్న డిమాండ్ తో పోరాటం చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలు సూచనలు కనుగుణంగా రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల గణన చేపట్టి అన్ని రంగాల్లో అవకాశాలు, అభివృద్ధి ఫలాలను పంచేందుకు కార్యచరణతో ముందుకు వెళ్తుందన్నారు. అట్టడుగు వర్గాలకు చట్టసభలలో జనాభాకు తగ్గట్లుగా అవకాశాలు లభించడం లేదన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్ ,జగ్జీవన్ రామ్ లాంటి మహా నాయకుల జయంతులు వర్ధంతిలే నిర్వహించకుండా ఆ మహనీయుల ఆశయాలకు



అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలకు రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లోనూ అవకాశాలు లభించేందుకు రాజకీయ నేతలు, పార్టీలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి , రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, సీనియర్ నేత ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , సుజాత నాయక్, గజ్జి భాస్కర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ ,లింగాల కిషోర్ గౌడ్ , శ్రీపాల్ రెడ్డి, కుట్ల నరసింహ యాదవ్, వేణుగోపాల్ యాదవ్, బుడ్డా సత్యనారాయణ, శశిధర్ రెడ్డి, చెన్న గోని రవీందర్, కళ్లెం సుజాత రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, నేలపాటి రామారావు, గణేష్ నాయక్, మాజీ కౌన్సిలర్లు మల్లారపు శాలిని, ప్రేమ్నాద్ గౌడ్, అక్కనపల్లి రాజేశ్వరి, భాను,పసుపులేటి సాయి నికేష్, రమేష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, రఘు మా రెడ్డి, తోకటి కిరణ్, దుర్గా రెడ్డి, వినయ్ పటేల్, షేక్ షాకీర్, చెరుకు భవాని, చెరుకు చిరంజీవి, రెంటాల కృష్ణ, కారుకొండ శివ, రమణాచారి, కందికంటి శ్రీధర్ గౌడ్ , బొంగు వెంకటేష్ గౌడ్, రమేష్ నాయక్, పల్స శ్రీధర్ గౌడ్ జానీ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం !!

**- హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

**- ప్రజలందరికీ మేలు జరగాలని ఆంజనేయుని వేడుకున్న ఎమ్మెల్యే**



నందిగామ:ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర): నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ గ్రామంలోని హనుమాన్ దేవాలయ ఏడవ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి లు ముఖ్యాతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు ప్రజలందరికీ మేలు జరగాలని దేవునికి మొక్కుకున్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జె,రాజు,యాదయ్య,జట్ట శ్రీశైలం, రుపతయ్య,పాండు, కుమార్,రాజు, శ్రీశైలం,ఆంజనేయులు,పాండు,రత్నం, మల్లేష్,జనార్ధన్,శ్రీను,మచ్చేందర్ కుమార్,బండ మల్లేష్,మాణిక్యం, అశోక్,బండ శ్రీశైలం,బండ నర్సింలు తదితరులు ఉన్నారు.



చంపాపేటలో మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

# ఎక్లాస్ ఖాన్ పేటలో ఏడుకొండల స్వామి కళ్యాణ వైభోగం

**కలియుగ ప్రత్యక్షదైవం..శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు !**
**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**
**షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన భక్తజన కోటి**
**గోవింద నామస్మరణతో మారుమ్రోగిన శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం**
**పండితులు రేపల్లె రాజు శర్మ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం కమనీయం**
**ఆధ్యాత్మిక పదాలకు అర్థాలు మార్చకండి - ఆధ్యాత్మికవేత్త రేవల్లి రాజు శర్మ**
**హాజరైన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, నాయకులు తదితర పుర ప్రముఖులు, జర్నలిస్టులు**

రంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర): శ్రీవేంకటేశ్వరస్వామి కలియుగ దైవంగా..ఏడుకొండలస్వామిగా, అనాధ రక్షకుడిగా, ఆర్తజనదీక్షాదక్షుడుగా, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడిగా అన్నింటికీమించి గోవిందుడుగా కొలవబడుతున్నాడనీ పద్మావతీదేవి, అలువేలుమంగ పతిగా, సప్తగిరీశుడుగా, తిరుమలేశుడిగా భక్తకోటికి దర్శనమిస్తున్నారు. వేంకటాద్రికి సరితూగే స్థానంగాని, వేంటేశ్వరుడికి సమాన దైవం లేదని పురాణాలు చెబుతున్నాయనీ స్వామివారిని నోరారా కీర్తిస్తూ ఎక్లాస్ ఖాన్ పేటలో ఏడుకొండల స్వామి కళ్యాణ వైభోగం నభూతో నభవిష్యత్ గా సాగాయి. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఆయన కుమారులు మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్, మురళీ కృష్ణ యాదవ్ తదితర కుటుంబ సభ్యుల నేతృత్వంలో జరిగిన స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఆలయంలో శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. ప్రముఖ పండితుడు రేపల్లి రాజు శర్మ ఆధ్వర్యంలో జరిగిన



కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది.

లోక కళ్యాణం కోసమే – మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్

లోక కళ్యాణం కోసమే కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కలియుగ వెంకటేశ్వర స్వామి తమ ఏక్లాస్ ఖాన్ పేట గ్రామంలో వెలిశారని, ప్రతి వార్షిక బ్రహ్మోత్సవాలకు వేడుకలు అంగరంగ వైభవంగా జరగడం వేలాదిగా భక్తులు స్వచ్ఛందంగా తరలిరావడం ఎంతో ఆనందంగా ఉందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య అన్నారు. స్వామివారి కృపకు పాత్రులైన భక్తులు గ్రామస్తులు నియోజకవర్గంలోని ఆయన ప్రాంతాల నుండి విచ్చేసిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆధ్యాత్మిక పదాలకు అర్థాలు మార్చకండి – ఆధ్యాత్మికవేత్త రేవల్లి రాజు శర్మ

భగవంతుని ఆధ్యాత్మిక పదాలకు మీడియాలో అర్ధాలు మార్చవద్దని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంగీకులు పురోహితులు రేవల్లి రాజు శర్మ అభ్యర్థించారు. ఎక్లాస్ ఖాన్ పేట గ్రామ శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం జరిగిన కళ్యాణంలో రేవల్లి రాజు శర్మ తనదైన శైలిలో భక్తులను చైతన్యపరిచారు. ముఖ్యంగా గోవింద అన్న పదం ఎంతో గొప్పదైనదని, కానీ సమాజంలో కొందరు ఈ పదాన్ని పలు మోసాలకు వాడుతున్నారని పేర్కొన్నారు. ఎవరైనా సొమ్ము దొంగతనం చేసే దానికి గోవింద నామం తగిలిస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా శఠగోపం విషయంలో కూడా ఎవరైనా ముంచి వెళితే దానికి ఆ మోసానికి శఠగోపం పెట్టి వెళ్ళాడంటూ రాస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక భగవంతుడి నామాలను పంగనామాలు అంటూ పలు కథనాలకు పేర్లు పెట్టడం ఆధ్యాత్మిక సభ్యత కాదన్నారు. ఈ సందర్భంగా శఠగోపం, నామాలు, గోవింద తదితరు ఆధ్యాత్మిక పదాల ప్రత్యేకతలను భక్తులకు వివరించారు. ముఖ్యంగా తీర్థ ప్రసాదాల విషయంలో కూడా ఇలాగే మాట్లాడుతున్నారని ఎవరైనా మద్యం పుచ్చుకుంటే తీర్థ ప్రసాదాలు తీసుకున్నారని వ్యంగ్యంగా చెబుతున్నారని ఇది సరికాదని భక్తులను, అదేవిధంగా మీడియా సంస్థలను కోరారు.

ప్రముఖులకు సన్మానం..





శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన నియోజకవర్గ పలువురు ప్రముఖులకు నాయకులకు జర్నలిస్టులకు ఆలయ నిర్వాహకులు ధర్మకర్తలు మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ కుమారులు వై రవీందర్ యాదవ్ మురళీకృష్ణ యాదవ్ తదితరులు ఘనంగా సన్మానించారు. వేదమంత్రాలు నడుమ పలువురికి కండువాలతో సత్కరించి ఆశీర్వచనం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, పౌల్ట్రీ ఫెడరేషన్ నేత పాతూరి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఎండి ఖాజాపాషా కెపి, ప్రముఖ న్యాయవాది మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రామకృష్ణారెడ్డి, వంకాయల నారాయణరెడ్డి, సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, దేవేందర్ యాదవ్, ఓగ్గు కిషోర్, విటల్, ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ వైస్ చైర్మన్ నటరాజన్, మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, మాజీ మహిళా కౌన్సిలర్లు చెట్ల పావని, మహేశ్వరి, పిల్లి శారద, వెంకట్రామి రెడ్డి, పటేల్ రాజేష్, భీశ్వ రామకృష్ణ, చిన్న, లక్ష్మీ నరసింహారెడ్డి, పుర ప్రముఖులు నాగిళ్ళ గోపాల్ గుప్తా, జర్నలిస్టులు రాఘవేందర్ గౌడ్, లక్కాకుల రమేష్ కుమార్, సాయి రెడ్డి, బైరమోని మహేష్, రాకేష్, జాకీర్, ఆవుల రమేష్, ఖాజా సోయిల్, శ్రీకాత్, ఫోకస్ రమేష్, శ్రవణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని కొత్తూరు, కేశంపేట నందిగామ కొందుర్గు, చౌదరిగుడ, ఫరూక్ నగర్, షాద్ నగర్ పట్టణం నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు..

## వై.రాపురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



ఉరవకొండ ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర): ఉరవకొండ మండల పరిధిలోని వై.రాపురం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా దళితులు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ ఆయన జీవితంలో దళితుల శ్రేయస్సు కోసం అనునిత్యం పోరాడిన ప్రపంచ మేధావి అని ఆయన రాసిన రాజ్యాంగం ప్రకారమే యావత్తు భారతదేశం పనిచేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న ఎర్ర స్వామి చెన్నప్ప ఎల్లన్న ఓబులేసు రాజు రాజశేఖర్ సోము తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఘననివాళులు అర్పించిన నాయిని..



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (విజన్అంధ్ర): రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ రోజు అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్ష్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత గణతంత్ర రాజ్యానికి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా నియమితులయి ఆ క్రమంలో ఆయన రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా నియమితులయ్యారు. డాక్టర్ అంబేద్కర్ ప్రధానంగా సమానత్వం,సామాజిక న్యాయం, అంటరానితనం వంటి దళితుల హక్కుల కోసం పోరాడారు. ఆశయాలను ఆచరణలో పెడితే.. మానవుడే మహనీయుడవుతాడు.. ఇదే బీఆర్ అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం అని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.ఏ.లు కడియం శ్రీహరి, కే.ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎం.పి. కడియం కావ్య, ఎం.ఎల్.సి. బసవరాజు సారయ్య, నగరమ మేయర్ గుండు సుధారాణి రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుస్రు పాషా, రాష్ట్ర ఫైనాన్సు కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమీషనర్ తానాజీ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అద్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, బెల్లయ్య నాయక్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూచన రవళి, ఈ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమము కోసమే ఐకేపి సెంటర్లు



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర ):వర్ధన్నపేట నియోజకవర్గం : రైతు ను రాజు ను చేయడం కోసమే ఇందిరమ్మ రాజ్యం పని చేస్తుందని అందులో భాగంగా రైతు సంక్షేమ ము కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వర్ధన్న పేట ఎమ్మెల్యే కే. ఆర్. నాగరాజు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు.ఆదివారం కాజీ పేట మండలం టేకులగూడెం లో ఐకేపి సెంటర్ ప్రారంబొత్సవ కార్యక్రమం కు వర్ధన్న పేట ఎమ్మెల్యే కే. ఆర్ నాగరాజు ముఖ్య అతిదిగా, ఆత్మీయ అతిథిగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





అందోల్ /మెదక్ ఏప్రిల్ (విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలంలోని వివిధ గ్రామలైన టి.లింగంపల్లి, ఆర్.ఇటిక్యాల, పోచారం,మర్పల్లి, సిందోల్ గ్రామాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.టీ.లింగంపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు,పీసీసీ మెంబెర్ మున్నూరు కిషన్,డాక్టర్ అక్బర్ అలీ,శివాజీ రావు,శ్రీనివాస్,జర్నలిస్ట్ సంతోష్ రావు,మైతాబ్,నజీర్, అయ్యుబ్,సంతోష్ రావు,సుభాష్ రావు,ఓసిం,ఖాజా,సురేష్ రావు,లింగప్ప, మల్లయ్య,పిఈటి లు అనిల్,రాజశేఖర్,డీలర్ సంజీవులు,అంబేద్కర్ యువజన నాయకులు నాగయ్య,శ్రీనివాస్,ఆనందం,శాం సుందర్, ప్రకాష్,జేషఫ్,శ్రీనివాన్,వినోద్,మహిపాల్,ప్రవీణ్,నరేష్, నర్సింలు,డేవిడ్,ఇమ్మనేలు,ఆత్మ రావు,దాస్,అమృత్, ఏసు,లక్ష్మణ్, శాంసన్, మహేష్,అరవింద్,వివిధ సంఘాల ప్రతినిధులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


## డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ అడుగుజాడల్లో అందరు నడవాలి - అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



అందోల్ /సంగారెడ్డి ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర ): జోగిపేట్ పట్టణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపించిన మార్గంలో ప్రజలందరూ నడుచుకోవాలని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత గా పేరు తెచుకున్న మహోన్నత వ్యక్తి మన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. అతని అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామ గౌడ్, మాజీ ఏ యం సి చైర్మన్ డి.బి నాగభూషణం,పట్టణ అధ్యక్షులు సారా శ్రీధర్,బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, పత్తి వీరేశం, మాణిక్ రెడ్డి,రాజు, మొగులయ్య, బిర్ల శంకర్, పూస నాగరాజు, ఖలీల్, రఫిక్, బబ్లు, ఆకుల శంకర్, సుధాకర్ గౌడ్, పరిపూర్ణం అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు దూరాలవాట్లకు దూరంగా ఉండాలి

**ఆశ్రమ్ హై స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్**
**విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన సీ పీ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర): తమ ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లి పరిధిలోగల ఆశ్రమ్ హైస్కూల్లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆకస్మిక తనిఖీ చేశారు. హై స్కూల్ విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఆదివారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుద్ధపల్లి ఆశ్రమ్ హై స్కూల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి స్థానిక స్థితిగతులను పరిశీలించారు. విద్యార్థులతో భేటీ అయి వారి సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు, పిల్లలకు భోజనం వడ్డించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కంప్యూటర్ రూమ్, లైబ్రరీ రూమ్, మెడికల్ రూమ్, కిచెన్ సెక్షన్ లో గల వసతులను తనిఖీ నిర్వహించారు వాటిని విద్యార్థులు ఏ విధంగా వాడుకుంటున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని ఉన్నత స్థాయిలో ఉన్న వారిని స్ఫూర్తిదాయకముగా తీసుకొని వారి అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని తద నుగుణంగా విద్యార్థులు ఏకాగ్రతతో పట్టుదలతో చదివి తమ లక్ష్యాలను సాధించవచ్చు అని హితవు పలికారు. విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సత్ప్రవర్తనకు సంబంధించిన నినాదం విద్యార్థులకు వెల్లడించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో పాటు డిచ్ పల్లి సిఐ మల్లేష్ , డిచ్ పల్లి ఎస్సై ఎం.డి. షరీఫ్, ఆశ్రమ్ హై స్కూల్ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతమైన తెలంగాణ ఉద్యమ కారుల చైతన్య యాత్ర



ఖమ్మం, ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (TUF) రాష్ట్ర అధ్యక్షులు Dr చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు, ఏప్రిల్ 21 రోజున సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్త “తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర” జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అమర వీరుల స్థూపం వద్దకు ఈ చైతన్య యాత్ర చేరింది.తెలంగాణ ఉద్యమకారుల అమరవీరుల స్థూపం వద్ద పూలు ,పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించినారు.అంతకు ముందు మహిళ ఉద్యమ కారులు పెద్దఎత్తున బతుకమ్మ లతో స్వాగతం పలికారు.ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలో భాగంగా 250 గజాల స్థలాన్ని,25 వెయ్యిల పెన్షన్ సౌకర్యాన్ని మరియు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా.చీమ శ్రీనివాస్,రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కె.వి కృష్ణారావు మరియు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య లు డిమాండ్ చేసారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తొలిదశ ,మలిదశ ఉద్యమకారులు అందరు మరియు శ్రేయోభిలాషులు అందరు పెద్దఎత్తున సికింద్రాబాద్ లో సీతాఫాల్మండి ఫంక్షన్ హాల్ లో జరిగే ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమ కారులు పగడాల నరేందర్ ,పెళ్ళూరి విజయ్ కుమార్,బచ్చల పద్మా చారి ,జడల వెంకటేశ్వరావు, రవిచంద్ర చౌహాన్,లింగం బోయిన సతీశ్, బి.ఎస్ పి.జిల్లా అధ్యక్షులు చెరుకు పల్లి నాగేశ్వరావు,తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా ముఖ్య కార్యదర్శి భట్టు రాజేందర్ నాయక్, వద్దెబోయిన వరలక్ష్మి ,రాచబోయిన ఉమాయాదవ్ ,షేక్ అబ్బాన్,ఎన్.డి.బురాన్,ఆసిఫ్,బాలిన భాస్కరరెడ్డి,,గొట్టెపర్తి శ్రీనివాస్,గాలి రాము గౌడ్, యాకుబ్,దొడ్డ శ్రీనివాస్ రెడ్డి,అడపా ప్రవీణ్ కుమార్,వెంకటప్పయ్య,సజ్జ రామకృష్ణ,కొరివి ధనలక్ష్మి, మేరీ, విక్టోరియా, కామని అనంతలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, జయ, పద్మ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

## రాజ్యాంగం మనకు అనేక రకాలైన హక్కుల్ని కల్పిస్తుంది - జి ఉత్తరయ్య

వనపర్తి జిల్లా ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)134 వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో, అచ్యుతపురం ,జగత్ పల్లి, మనిగిల్ల, మరియు పెద్దమందడి గ్రామాల్లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు జిల్లా సీనియర్ జడ్జి వి.రజని ఆదేశానుసారం ఆయా గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి. ఉత్తరయ్య డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ గారు పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతి పెద్ద లిఖిత పూర్వకమైనదని , న్యాయ పర చట్టాలు, విధులు, హక్కుల ను బాధ్యత గ నిర్వర్తిస్తూ మన రోజు వారి దైనందిన జీవన శైలి కి పాటు పడుతున్నాం అంటే దానికి కారణం అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం అని తెలియజేశారు. రాజ్యాంగం లో ని చట్టాలకు అనుగుణంగా ఉచిత న్యాయ సలహాల ను పొందేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని కోరారు. అదే విధంగా పోక్సో యాక్ట్,బాల్య వివాహాల, మోటార్ వెహికల్ యాక్ట్ ,పట్ల అవగాహన కలిగి, డ్రగ్స్ మత్తు పదార్థలకి దూరంగ ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ , రైసింగ్ హ్యాండ్స్ చైర్మన్ కేశవులు,సభ్యులు KGBV CRT టీచర్ శ్రీదేవి,మోహన్ కుమార్, రాజారాం ప్రకాష్, పారా లీగల్ వాలంటీర్ లు మహ్మద్ బిన్ ఒమర్, రాజేంద్రకుమార్ లోక్ అదాలత్ సిబ్బంది దళిత సంఘాల నాయకులు KGBV విద్యార్థినులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి జిల్లాలో ఇంచార్జ్ మంత్రి పర్యటన

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, అధికారులతో సమీక్షలు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14( విజన్ ఆంధ్ర ): నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం హైదరాబాద్ నుండి బయలుదేరి కామారెడ్డి జిల్లాకు చేరుకుంటారు. అక్కడ వ్యవసాయ , పౌర సరఫరాల , మార్కెటింగ్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ , గ్రామీణ,పట్టణ శాఖ, నీటి సరఫరాకు సంబంధించిన అధికారులతోనూ సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం కామారెడ్డి నుండి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం చేరుకొని సన్న బియ్యం లబ్ధిదారులతోని సహపంక్తి భోజనం చేయనున్నారు. తర్వాత క్షత్రియ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందించనున్నారు. మూడు కోట్ల రూపాయలతో మినీ ట్యాంక్ బండ్ కు ఫౌండేషన్ స్టోన్ వేయనున్నారు.. సాయంత్రం నాలుగు గంటలకు ఆర్మూర్ నుండి బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్గల్ మున్సిపల్ కార్యాలయనికి చేరుకుంటారు. అక్కడ సహస్ర ఫంక్షన్ హాల్లో షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నారు. భీమ్గల్ నుండి మోర్తాడు కు చేరుకొని విరామం తీసుకుని హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు..

## సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మంచి ఆలోచన తోటి పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి రేషన్ షాపుల్లో సన్న బియ్యం తీసుకుంటున్న కుటుంబం ఇంట్లో భోజనం చేసి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ పట్టణం లోని టిడి గుట్ట లో నివాసం ఉంటున్న చిరు వ్యాపారి నర్సింహులు, పద్మమ్మ ఇంట్లో వారితో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మమ్మ రుచికరమైన వంటకాలు తయారు చేసి, కడుపు నిండా మాకు భోజనం పెట్టారని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏ ఉద్దేశంతో అయితే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందో ఆ ఉద్దేశం మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం పంపిణీ ఉండేదని, దానివలన చాలా మంది వాటిని బయటి వ్యక్తులకు అమ్మి షాపుల్లో సన్న బియ్యం కొనే వారని అలా చేయడం వల్ల పేద కుటుంబాలకు ఆర్థిక భారం కూడా పడేదని ఆయన చెప్పారు. ఇప్పుడు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ వలన ప్రతి కుటుంబానికి సుమారు 1000 రూపాయల నుంచి 1500 రూపాయల వరకు ఆదా అవుతుంది అని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే మా ఇంట్లో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని పద్మమ్మ నర్సింహులు దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న, ప్రశాంత్, నాయకులు నవనీత , చర్ల శ్రీనివాస్, శంకర్ , మొదటి పట్టణ సిఐ అప్పయ్య తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలి మాజీ ఎంపీ నామ

### లక్ష్మీ డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ



ఖమ్మం, ఏప్రిల్14(విజన్ ఆంధ్ర): బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మానవతా దృక్పథానికి చిరునామా గా నిలిచే ఘటన ఇది. దశాబ్దకాలం క్రితం స్వర్గీయ చిత్తారి శ్రీ హరి అమ్మాయి అఖిల భవిష్యత్తు కోసం మాజీ ఎంపీ నామ చేసిన సహాయం నేడు ఒక గొప్ప విజయానికి మార్గం వేసింది. అప్పట్లో ఆ అమ్మాయిని డాక్టర్ చదివించాలన్న వారి నాన్న శ్రీహరి కోరిక, ఆయన కాలం చేసిన తర్వాత ఆయన కలను నెరవేర్చేందుకు ఆ అమ్మాయి చదువు ఖర్చులను నామ భరించారు. ఆమె బిడిఎస్ పూర్తిచేసే వరకు అండగా నిలిచారు. ఈ రోజు ఆమె ఒక డెంటల్ డాక్టర్గా, తన సొంతంగా తన భర్త డాక్టర్ రవి శంకర్ తో కలిసి ఖమ్మం కార్పొరేషన్ ఆదిత్య థియేటర్ రోడ్ లో లక్ష్మీ డెంటల్ కేర్ దంత వైద్యశాల స్థాపించగా, ఆ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తో కలసి సోమవారం నాడు హాస్పిటల్ ప్రారంభోత్సవం చేశారు. హాస్పిటల్ నిర్వాహకులు నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలని నామ సూచించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా గౌరవ అతిధి గోసుల వీరాస్వామి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి క్రిష్ణ, కార్పొరేటర్లు దాదే అమృత, పల్లా రోజ్ లీనా, ఎస్.కె మక్బుల్ హాజరైనారు. డాక్టర్ అఖిల మాతృమూర్తి ఇందుమతి తన భర్త ఆశయాలకు అనుగుణంగా వారి అమ్మాయి చదువుకు సహకరించిన మాజీ ఎంపీ నామ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటన యువతకు స్ఫూర్తిదాయకం. నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ స్థాపించిన నాటి నుండి ఎంతో మంది నిరుపేద పిల్లలకు నామ సహాయం ఒక దిక్సూచి. విద్య ద్వారా మార్పు సాధ్యమవుతుందన్న నామ నమ్మకానికి ఇది ఒక ప్రత్యక్ష ఉదాహరణ. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, మోరంపూడి ప్రసాదరావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, వీరాస్వామి, మాధవి, అప్పారావు, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కాంస్య విగ్రహానికి నగదు పారితోషకం

**ఎన్నేపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసే కాంస్య విగ్రహానికి 51 వేల రూపాయలు నగదు విరాళం**

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంతోష జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కోటపల్లి రాజు దంపతులు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర ) : బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు నగదు పారితోషికం అందజేశామని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంతోష, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కోటపల్లి రాజు దంపతులు అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల అంబేద్కర్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఎన్నెపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసే డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి తన వంతు సహాయంగా 51 వేల రూపాయలు నగదు విరాళాన్ని జిల్లా ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్ మల్లేశంకు అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరివాడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను మనమందరం ఆచరించాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టం చేశారు. బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ వర్గాలు శాసన అధికారాలలో భాగస్వాములు అవుతున్నారని గుర్తు చేశారు. పలు ఉన్నత పదవులు చేపట్టేందుకు అవకాశం దక్కిందన్నారు. నేటి యువత బి.ఆర్ అంబేద్కర్ గురించి తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఆనంద్ మాదిగతో పాటు మహనీయుల ఉత్సవ సమితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**– యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి**



గజ్వేల్, 14 ఏప్రిల్ 2025 (విజన్ ఆంధ్ర) : పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంగణంలో మొక్కలు నాటిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ నాయకులు సమీర్, గుంటుకు శ్రీనివాస్,అజార్, నాగరాజు నేత, సుఖేందర్ రెడ్డి, జకీర్, అరుణ్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) రక్తదానం మహాదానం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఏనుగొండ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహబూబ్ నగరంలోని ఏనుగొండ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో ఎస్విఎస్ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మరియు ఉచిత మెడికల్ క్యాంపు శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్త దాతలను ఆయన ప్రత్యేక అభినందించారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ సభ్యులు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు . అందుకు యూత్ కాంగ్రెస్ నాయకులను ఆయన అభినందించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేకి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు కిరణ్, వెంకటేష్ గౌడ్, సాయిబాబా, ప్రవీణ్ కుమార్, సంజీవ్ రెడ్డి, అబ్దుల్ హక్, సంజీవ్ రెడ్డి, ఇమ్మడి పురుషోత్తం, చర్ల శ్రీనివాసులు, అశ్వాక్, మురళీధర్ గౌడ్, శాంతి కుమార్, మహ్మద్ కలీం, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మహనీయుల అడుగుజాడల్లో నడువాలి మాజి ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

ముధోల్, ఎప్రిల్ 14(విజన్ ఆంధ్ర): ప్రతి ఒక్కరూ మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి అన్నారు,మండల కేంద్రమైన తానూర్ లో సోమవారం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే విఠల్ ముఖ్యతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేద,బడుగు,బలహీన,పీడిత,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని,ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,రాజ్యాంగం మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా ఆర్టికల్స్ అమలు చేస్తున్నారని అన్నారు,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే మనం ఇంత స్వేచ్ఛగా ఉ న్నామని,అంబేద్కర్ గారి పేరు చిరస్మరణీయంగా ఉంటుందని అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజన్న,మాజి సర్పంచ్ వాడేవార్ విఠల్,మాజి ఆత్మ చైర్మన్ పోతా రెడ్డి,నాయకులు శివాజీ పటేల్,పుండలిక్,లక్ష్మారెడ్డి,డాక్టర్ రాజు,డాక్టర్ చంద్రకాంత్,పవార్ భీం రావు, సూర్యకాంత్ పవార్,భగవాన్,మానిక్ రావు,యువకులు,మహిళలు,తదితరులు,పాల్గొన్నారు..

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం...



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఆవరణలో డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి చందర్ నాయక్. జిల్లా గ్రంథాలయ శాఖ చంద్రకాంత్ రెడ్డి నివాళు లర్పించారు.భారత రత్న బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చడమేనని చందర్ నాయక్ అన్నారు. సోమవారం డా. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ పరిధి కేంద్రంలోని జిల్లా , అదనపు కలెక్టర్ చందర్ నాయక్ జిల్లా గ్రంథాలయ శాఖ చంద్రకాంత్ రెడ్డి తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయల సాధనకు కృషి చేసి,ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. అందరికీ న్యాయం జరిగేలా అంబేద్కర్ ఆలోచనల స్పూర్తితో ముందుకు సాగుతున్నారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు తాము రిజర్వేషన్ ఫలాలు పదవులను అనుభవిస్తున్నామని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని రజిత, ఈ.డి ఎస్ సి కార్పొరేషన్ దయానంద్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, బహుజన సంఘ నాయకులు కొత్తపల్లి మల్లయ్య మరియు వివిధ సంఘాల నాయకులు సహాయ సంక్షేమ అధికారి వెంకటేష్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంక్షేమ అధికారులు మరియు కళాజాత బృందం తదితరులు పాల్గొన్నారు,

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర ప్రతినిధి)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ కూడలిలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో ఆనాటి కాలములో ఉన్న అస్పృశ్యత, అంటరానితనపై అలుపెరుగని పోరాటం చేయడమే కాకుండా భావి భారతదేశం ఏ విధంగా ఉండాలో ఊహించి ప్రపంచం మెచ్చిన భారత రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. కేవలం విద్య ద్వారానే సమాజంలో గౌరవం ఆర్థిక సమానతలు సాధించవచ్చని చాటి చెప్పారని కొనియాడారు. అంతటి మహనీయుడు ప్రతి ఒక్కరికి స్పూర్తి ప్రదాత అని అన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ఏడీ మల్లికార్జున రావు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంధం గట్టయ్య, సంఘ నాయకులు గంధం నాగరాజు, రాజా రామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం అంబేద్కర్ మనకిచ్చిన వరం

### బీజేపీ జాతీయ నాయకులు, పొంగులేటి



ఖమ్మం, ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర )బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలురాజ్యాంగ పీఠిక పత్రాలతో ప్రమాణందివంగత బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు వరంలాంటిదని, బడుగు, సబ్బండ వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి ఫలాలు అందుతున్నాయంటే ఆ మహనీయుడే కారణమని బీజేపీ జాతీయ నాయకులు, మాజీ శాసనమండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ కూడలిలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుండి బీజేపీ శ్రేణులు, అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠిక పత్రాన్ని చదువుతూ పార్టీ శ్రేణులతో రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని, అంబేద్కర్ ఆశయన సాధనకు కృషి చేస్తామని పొంగులేటి సుధాకర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేది ఒక బీజేపీ ప్రభుత్వమేనన్నారు. దేశంలో బడుగు బలహీనవర్గాల ప్రజలకు మూడు పూటల తిండి, కనీస సదుపాయాలు అందుతున్నాయంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయడమే కారణమన్నారు. అలాంటి మహనీయుడిని స్మరించుకుంటూ ఈనెల 25వ తేదీ వరకు బీజేపీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించడంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటేనే దేశం బాగుంటుందనే ఉద్దేశం బీజేపీది అని, అందులో భాగంగానే స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యపరిచి శుద్ధ భారత్‌ను నిర్మిస్తున్నట్లు వెల్లడిరచారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పొంగులేటి సుధాకర్‌రెడ్డి అనంతరం జడ్పీ సెంటర్‌లోని గోంగూర వెంకటేశ్వర్లు (జి.వి) ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధ రిసార్ట్స్ సెంటర్‌లో పార్టీ శ్రేణులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్, దేవకి వాసుదేవ రావు, నున్నా రవి, ఈవీ రమేష్, దొంగల సత్యనారాయణ, కోటమర్తి సుదర్శన్, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, విజయరెడ్డి, మందా సరస్వతి, మణి, స్వరూప, నీలిమ, నీరుడుకొండ ఉషారాణి, రేఖ సత్యనారాయణ, మాడుగుల చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు ఆవరణలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నిజామాబాద్ ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)జిల్లా కోర్ట్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి నిజామాబాద్ బార్ అసోసియేషన్ లో అధ్యక్ష కార్యదర్శులు ఎం. సాయ రెడ్డి, మాణిక్ రాజు ల్స్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు . మొదట ఆయన చిత్ర పటానికి పువ్వుల మాలలు వేసినారు అనంతరం న్యాయవాదులు బాస రాజేశ్వర్, జగన్ మోహన్ గౌడ్,సుజిత్,సురేష్, మాణిక్ రాజు లు ఆయన సేవలను కొనియాడారు, అనంతరం అధ్యక్షులు సాయ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం రావడంలో ఆయన కృషి మరువ లేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రతినిధి రమాదేవి. నారాయణ దాస్, దిలీప్ సురేష్, ఝాన్సి రాణి, శ్రీమాన్, భిక్షపతి, ముబీన్ మద్దేపల్లి శంకర్ అయ్యూబ్, ఇంతియాజ్, నారాయణ,ప్రవీణ,వెంకటేష్, అఖిల, సినియర్ జ్యూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు




## రాజ్యాంగ వ్యతిరేకమైన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

ఖమ్మం ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర)వక్ఫ్ సవరణ చట్టం కేవలం మైనార్టీల పై మాత్రమే కాదు , ఇది భారత రాజ్యాంగం పైన దాడి వంటిదని పలువురు వక్తలు తీవ్రంగా విమర్శిస్తూ , రాజ్యాంగ వ్యతిరేకమైన ఈ వక్ఫ్ సవరణ చట్టం ను వెంటనే ఉప సంహరించుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పరిషత్ సెంటర్ లో వక్ఫ్ సవరణ చట్టం బిల్లు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కు తీరని విఘాతాన్ని కలిగించే చర్యగా పేర్కొంటూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ ఆధ్వర్యంలో పలువురు ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి , నిరసన ప్రకటిస్తూ , భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళు లర్పిస్తూ .... తమ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ బాధ్యులు మౌలానా మహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాష్మీ మాట్లాడుతూ ఇది కేవలం ముస్లిం మైనార్టీ లకు మాత్రమే సంబంధించిన విషయం కాదని , మీ అందరికీ సంబంధించిన విషయం .. భారత రాజ్యాంగం ప్రకారం భారత ప్రజాస్వామ్య విధానాల ప్రకారం ఒకరి హక్కులను విఘాతం కలిగించే చర్య చేపట్టడం అంటే వారి హక్కుల పై దాడి చేయడమే అని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్టాన్ని ఉప సంహరణ చేసుకునే వరకు తమ ఉద్యమం తమ పోరాటం శాంతియుతంగా , సామరస్యంగా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ రైతుల చట్టాలను ఏ విధంగా రద్దు చేశా రో , అదేవిధంగా ఈ వక్ఫ్ చట్టాన్ని కూడా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విభజన రాజకీయాలకు తెర లేపే క్రమంలో ఈ చట్టం ను ప్రవేశపెట్టారని , ఈ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసేంతవరకు తాము విశ్రమించమని స్పష్టం చేశారు. సిపిఎం నాయకులు వై. విక్రమ్ మాట్లాడుతూ ముస్లిం సోదరుల పక్షాన వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా తమ మద్దతు ఉంటుందని తెలిపారు. బూటకపు రాజకీయాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఇలాంటి రాజకీయాలను ఉపసంహరించుకుంటే మంచిదని హితవు పలికారు. సిపిఐ నాయకులు మహమ్మద్ సలాం మాట్లాడుతూ వక్ఫ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లింలకు , వారి పోరాటాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు , వారి న్యాయమైన పోరాటానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రముఖ విద్యావేత్త , న్యాయానికి నిపుణులు మహమ్మద్ అసద్ మాట్లాడుతూ వక్ఫ్ పై యు పీ ఐ ప్రభుత్వ హాయంలో చేసిన సవరణ ల విషయంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం అవాస్తవం తో కూడి ఉందని ఆరోపించారు. ఇది ముస్లింల వ్యతిరేకత తో పాటు రాజ్యాంగం , ప్రజాస్వామ్యం పై పాషవిక దాడి వంటిదని విమర్శించారు. శాంతియుతంగా , సామరస్యంగా ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు సూచించిన విధంగా తమ ఆందోళన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని అన్ని మసీదుల బాధ్యులు , ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా సభ్యులు , పార్టీల నాయకులు , ఇతర సంఘాల ముస్లిం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సుమారు గంట పాటు జరిగిన ఈ నిరసన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు నివ్వకుండా ప్రశాంతంగా జరగడం పట్ల పలువురు పలువురు అభినందనలు ప్రకటించారు. భవిష్యత్తులో కూడా జరగబోయే ఉద్యమాలు, పోరాటాలకు ఇదే విధమైన స్ఫూర్తితో , అంకిత భావంతో సంఘీభావం పలకాలని ఆకాంక్షించారు. కాగా ఈ కార్యక్రమంలో సిపిఎం , కాంగ్రెస్ , టిఆర్ఎస్ నాయకులు , కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ , జబ్బార్ , చోటేబాబా ,షేక్ అబ్దుల్ రషీద్ , ఖమర్ , షౌకత్ అలీ , అశ్రఫ్ , వి . లక్ష్మీనారాయణ , ముఫ్తీ రవ్ఫ్, ఐలే హదీస్ నాయకులు అజారుద్దీన్ , ఆ హసన్ , ఐ లే సున్నత్ నాయకులు ఖాద్రి , జే ఐ హెచ్ నాయకులు ఖలీల్ అహ్మద్ ఖా న్, జమీల్ అహ్మద్ ఖాన్ , తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం..

సూర్యాపేట ఏప్రిల్ 14:(విజన్ ఆంధ్ర)బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో ఖమ్మం ఎక్స్ రోడ్ వద్ద అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలభిషేకం చేసి మాట్లాడారు రిజర్వేషన్లు కల్పించి బిల్లును చట్టసభలో ఆమోదంతో బడుగు బలహీన వర్గాల సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని నిరూపితమైందన్నారు.కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల న్యాయం చేస్తుందని మరోసారి రుజువైందని తెలిపారు. ఎవరు చేయలేని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని అన్నారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తున్నామని చెప్పడానికి బీసీ రిజర్వేషన్ను,ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభలో ప్రవేశపెట్టడమే నిదర్శనం అని తెలిపారు.ఎన్నికల్లో హామీ ఇచ్చినం మాట ప్రకారం రాష్ట్రంలో కులగనణ పూర్తి చేసి కాంగ్రెస్ చరిత్ర సృష్టించడమే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో బైరు శైలేందర్, పోలగాని బాలు గౌడ్,చింతమల్ల రమేష్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,రుద్రంగి రవి, నాగుల వాసు, రావుల రాంబాబు,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు పిడమర్తి నాగరాజు, వల్దాస్ శ్రీను, చంచెల నిఖిల్ నాయుడు,ఆలేటి మాణిక్యం, కోల నాగరాజు,బొజ్జ సంజయ్,దివ్య, పిడమర్తి శంకర్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం స్ఫూర్తితో అభివృద్ధి దిశగా పయనం

## అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్, ఏప్రిల్ 14 :( విజన్ ఆంధ్ర ) భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితో భారతదేశం అన్ని రంగాలలో అభ్యున్నతి సాధిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని పులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని మతాల వారు సమానంగా అభివృద్ధి చెందాలని బాబాసాహెబ్ అంబేడ్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఉద్బోధించారు. ఈ దిశగా రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించారని గుర్తు చేశారు. రాజ్యాంగం ఆధారంగానే నేడు శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలు పని చేస్తున్నాయని, అందరికీ సమాన హక్కులు, ఫలాలు అందుతున్నాయన్నారు. సమానత్వం, సామాజిక న్యాయంతో పాటు అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే జిల్లా



యంత్రాంగం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.పుర ప్రముఖులతో కలిసి అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ, ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ అంకిత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు,బాధ్యతలను, పదవులను చేపట్టగలుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా వ్యవహరించిన డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ అన్ని వర్గాల వారికి హక్కులను కల్పిస్తున్నాయని, భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు కూడా ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపర్చినవే అని గుర్తు చేశారు. మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఎటువైపు చూసినా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం అంకిత భావంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారిణి నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజ్యాంగమే దేశానికి శ్రీరామరక్ష..

**ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు.. దేశ అభ్యున్నతికి ఆయన కృషి అందరికీ స్ఫూర్తిదాయకమని**



సూర్యాపేట ఏప్రిల్ 14:(విజన్ ఆంధ్ర)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు,బాధ్యతలను, పదవులను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద శాసనసభ్యులు జగదీష్ రెడ్డి, మందుల సామేల్ సంఘ నాయకులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే అందరికి విద్యతో పాటు సమాన హక్కులు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి ఆని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి పూర్ణ రూపుకు తీసుకువచ్చారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్ ను ఈరోజు నుండే అమలులోకి తీసుకురానుందని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళుతున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు. చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు. అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. నిమ్న కులం లో పుట్టి ఎన్నో అవమానాలకు గురై ,చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా సమానత్వం కోసం ప్రజాతంత్ర శక్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అని పిలుపునిచ్చారు.సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి శ్రీరామనక్షా అని మనం ఈతకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని శాసనసభ్యులు తెలిపారు. హైదరాబాదులో మరిక్కడ లేనటువంటి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు విద్యకు ఉన్న ప్రాధాన్యత కోసం పూలే చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని అంబేద్కర్ అందరికీ విద్యా అందించడమే నిజమైన పోరాటమని తెలిపారు చదువు లేకనే దేశం వెనుకబడిందని గుర్తించడం గొప్ప వ్యక్తి స్ఫూర్తిని అంబేద్కర్ తన కార్యచరణలో చూపించారని తెలిపారు దేశానికి అద్భుతమైన మార్గ నిర్దేశం చేసిన అంబేద్కర్ను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని సూర్యాపేట శాసనసభ్యులు తెలిపారు.అనంతరం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగానే మనందరం ఇక్కడ సమీకరణమయ్యామని దేశంలో జరిగే ప్రగతి సూచికలు రాజ్యాంగం లో పొందుపరిచిన ప్రకారమే జరుగుతున్నాయన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కుల తోటే ప్రజాప్రతినిధి స్థాయికి ఎదిగానని బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఎంతో కృషి చేశానని నేటి యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని బాగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని ఎక్కడైనా సరే విద్యార్థులు చదువుపై ఆసక్తి ఉండి చదువుకోలేని పిల్లలను ప్రతి సంవత్సరం హాస్టల్లో చేర్పించి చదివిస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నర్సింహ మాట్లాడుతూ ఇక్కడకు వచ్చిన అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతి కోసం అంకితమై బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేశారన్నారు. ఎలాంటి అవకాశాలు లేని కాలంలో ఉన్నత చదువులు చదివినారు, విదేశాల్లో విద్యను అభ్యసించారు అన్నారు. ప్రపంచ మేధావిగా పేరు పొందారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. దేశ అభ్యున్నతికి ఆయన కృషి అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. మహనీయులను స్మరిస్తూ మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. అనంతరం పలు సంఘాల నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు వారిని స్ఫూర్తిగా తీసుకొని అందరం ముందుకు నడవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఎస్సీ అభివృద్ధి అధికారి లత,డిటిడిఓ శంకర్, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం,డి ఆర్ డి ఏ పిడి వివిఅప్పారావు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్ వివిధ సంఘాల నాయకులు చిన్న శ్రీరాములు, తప్పెట్ల శ్రీరాములు, అంజద్ ఆలీ,తదితరులు పాల్గొన్నారు.

## ,ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### వికారాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి పెద్దింటి నవీన్ కుమార్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర ) : భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదినం సందర్భంగా వికారాబాద్ మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని అనేక గ్రామాలలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు తొడిగల సదానం ద రెడ్డి సీనియర్ నాయకులు బసవలింగం ప్యాట శంకర్ ,మండలంలోని బూత్ అధ్యక్షులు చంద్రశేఖర్ శ్రీశైలం మనోహర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. కొత్తగడి ఎర్రవల్లి అత్వెల్లి మైలార్ దేవరంపల్లి పీలారం ధన్నారం సిద్ధులూరు తదితర గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించి ఆయన చూపిన బాటలో కార్యకర్తలందరూ పనిచేయాలని మన ప్రధానమంత్రి చేపడుతున్న సంక్షేమ పథకాలను చిట్ట చివరివరకు తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(విజన్ఆంధ్ర)రాజ్యాంగ నిర్మాత డా" బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయడం జరిగిందిఈ సందర్భంగా అధ్యక్షులు నంద రమేష్ మాట్లాడుతూ ఆయన అంటరానితనం మరియు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తిఅంబేత్కర్ రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటికి చేర్మెన్ గా పనిచేశారు.ఆయన రాజ్యాంగంలో సమానత్వం సామజిక న్యాయం మరియు వ్యక్తిగత హక్కుల సూత్రాలను పొందుపరిచారని అన్నారు. అదేవిదంగా ప్రధాన కార్యదర్శి బండారి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాల సంక్షేమం మరియు అభివృధికి హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్, ప్రధాన కార్యదర్శి బండారి సురేందర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు కోలా శ్రీకాంత్ గౌడ్,సహాయ కార్యదర్శి మోహన్ రెడ్డి, లక్ష్మణ్ రావ్, నారాయణ, రజనీకాంత్, స్టీఫెన్ రాజు, భాస్కర్, సంతోష్,తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (విజన్ఆంధ్ర)ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సామాజిక శాస్త్రాల మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ ల ఆధ్వర్యంలో, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ మాట్లాడుతూ, నవభారత నిర్మాతగా, భారత రాజ్యాంగ రూపకర్తగా, అఖండ మేధావిగా, న్యాయ శాస్త్ర కోవిధుడిగా,ఆర్థికవేత్తగా, ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనారిటీ, మహిళల,ఉన్నత కులాలలోని వెనుకబడిన వారి హక్కుల కోసం పోరాడిన అంబేద్కర్ సేవలు మరువలేనివని అన్నారు . ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి వారి సేవలను కొనియాడి పూలమాలతో నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వ ప్రసాద్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి లెఫ్టినెంట్ డాక్టర్ సుధాకర్ , ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి ఎన్ రాములు, అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె గణేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పి రాజగంభీర్ రావు, డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్, డాక్టర్ బి శారద, అధ్యాపకులు కవిత,సత్యశ్రీ, విద్యార్థిని విద్యార్థులు ,వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ లాంటి ఆదర్శవంతమైన జీవితాన్ని అలవాటు చేసుకోవాలి

భూపాలపల్లి జిల్లా 14 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)దేశ వ్యవస్థలన్నీ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగానికి లోబడి పనిచేస్తాయని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రరావు అన్నారు. మహనీయులు అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికర సంస్థ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద్భంగా జడ్జి మాట్లాడుతూ మహనీయులు అంబేద్కర్ యొక్క స్ఫూర్తిని ప్రతివొక్కరు అందిపుచ్చుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, కార్యదర్శి వి. శ్రావణ్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ప్రియాంక. స్పెషల్ పి. పి ఎన్. విష్ణువర్ధన్ రావు, మంగలపల్లి రాజ్ కుమార్, ఇందారపు శివ కుమార్, సంగెం రవీందర్, కనపర్తి కవిత, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దోమకొండలో జై భీమ్ జై బాబు జై సం విధాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (విజన్ఆంధ్ర)భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని దోమకొండలో జై భీమ్ జై బాబు జై సం విధాన్ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు అనంతరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆబ్రవైన స్వామి మాట్లాడుతూ బేషరతుగా అమిత్ షా లోక్సభలో చేసిన వ్యాఖ్యలకు దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు సర్వమత సమానత్వమే అంబేద్కర్ మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ విధానమని తెలిపారు. మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

మహబూబ్ నగర్( విజన్ ఆంధ్ర) క్రిస్టియన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ లో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూఅణగారిన వర్గాల హక్కుల కోసం, అలుపెరగని పోరాటం చేసిన గొప్ప నేత అంబేద్కర్ అని,అట్టడుగు స్థాయి నుండి గొప్ప నేతగా ఎదిగిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం అని అన్నారు. కార్యక్రమ ముఖ్యకార్య నిర్వాహకులు డాక్టర్ ఉస్కిల్ల వెంకట్రాములు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆని అన్నారు. కుల సంఘ పెద్దలు మాట్లాడుతూ ఆయన అడుగు జాడల్లో నడిచేందుకు అందరూ కృషి చేయాలి అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజన్న, మాజీ కో ఆప్షన్ మెంబర్ పల్లె రవి, మహనీయుల



శోభయాత్ర వ్యవస్థాపకులు చీఫ్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి పరమేశ్వర్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మహనీయుల శోభాయాత్ర అధ్యక్షులు పాతూరి రమేష్, పడకంటి యాదగిరి వర్కింగ్ ప్రెసిడెంట్, కె వినయ్ కుమార్ , పీటర్ బూమ్ పాగ్ జాన్ సుందర్, పాండు, కదిరి ఆంజనేయులు ఇమ్మానుయేల్ ,కిషోర్ , కృష్ణయ్య , రాము నాయక్, శంకర్ నాయక్, జైపాల్ , శ్రీనివాస్ నాయక్, వెంకటేష్ నాయక్, భాస్కర్ నాయక్ కార్యక్రమంలో క్రిస్టియన్ పల్లి వాసులు, పెద్దలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



భూపాలపల్లి జిల్లా 14 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)పోలీసు కార్యాలయంలో అంబేదర్ 134 వ జయంతి వేడుకలు ఎస్పి కిరణ్ ఖరే ఆదేశాలతో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏ.ఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి బోనాల కిషన్ మాట్లాడుతూ...డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేసారనీ, ఎలాంటి అవకాశాలు లేని కాలంలో ఉన్నత చదువులు చదివి, విదేశాల్లో విద్యను అభ్యసించారని అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు.మహనీయులను స్మరిస్తూ. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ. భావితరాలకు అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించి భారతదేశానికి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని చాటిన మహోన్నత దేశ నాయకుడన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ఓటు హక్కు గొప్పతనం, ప్రజలే పాలకులను ఎన్నుకునే విధంగా రాజ్యాంగం రూపొందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర రావు, నరేష్, కిరణ్, నగేష్, రత్నం జిల్లా పరిధిలోని ఎస్ఐలు, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలులో జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకీ



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని, అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారి ఎస్పీ డి. జానకి, అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్ చిత్రపటానికి కూడా పూలమాల వేసి స్మరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, స్వాతంత్ర్యం, విద్య, శ్రామిక హక్కుల కోసం పోరాడిన గొప్ప క్రాంతికారుడిగా నిలిచారు. ఆయన భావాలు సమాజ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయి. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి ఆశయాలను అనుసరిస్తూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు ,అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ డీసీఆర్బీ రమణా రెడ్డి, పోలీస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, రవి, నగేష్ మరియు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు అంబేద్కర్ సేవలను గుర్తుచేసుకుంటూ మౌనంగా నివాళులు అర్పించారు.

# మన భారతదేశం రాజ్యాంగం ఇంత మంచిగా ప్రపంచంలో ఎక్కడా లేదు

### ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్

ఆర్మూర్ ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) సోమవారం నాడు భారత రత్నా ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉదయం ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పెద్ద ఎత్తున దళిత సంఘాల నాయకులు ,కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు , ముస్లిం నాయకులు ,బీసీ సంఘాల నేతలు ,పోలీస్ ఉన్నత అధికారులు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ , ప్రభుత్వ ఉ ద్యోగులతో కలిసి ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు ,ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ%శీ% ప్రపంచ రాజ్యాంగాల కంటే ఎంతో గొప్పది , దృఢమైనది ,అంతే కాకుండా లిఖిత రాజ్యాంగం కూడా , ప్రపంచంలో ఇలా ఎక్కడ లేదు ,పేద ,ధనిక , ఎక్కువ వారు , తక్కువ వారు ,అనే తేడా లేదు ,అతి సామాన్యుడికి గొప్పోళ్లైన అంబానీ ,ఆధాని ఆదినేతలకు కూడా సమాన న్యాయమే ఉంటుంది అదే మన అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతనం ,ప్రతి వ్యక్తికి రాజ్యాంగం నుండి రక్షణ ఉంది , ప్రతి పౌరుని ప్రాథమిక హక్కులకు భంగం కలుగకుండా గట్టి రక్షణ ఉంది అలా ఉండడం వల్లే ఈరోజు దేశంలోనీ అట్టడుగు దళిత మైనారిటీలు , బహుజనులు బీసీలు రక్షణ పొందుతున్నారు ,ఇప్పటికీ చాలా మంది ప్రజలకు రాజ్యాంగంపై అవగాహన లేదు పాఠశాలల్లో 5వ తరగతి నుండి డిగ్రీ వరకు రాజ్యాంగ పీఠికలు పొందుపరిచాలని దానివల్ల ప్రజలకు మంచి వస్తుందని ,ప్రభుత్వం రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా పొందుపరిచాలని ఆయన డిమాండ్ చేశారు ఐనా ఇప్పుడు కూడా కొంత మంది దోపిడీదారులు దేశంలోనీ నూటికి 80 శాతం గల బహుజనులైన యస్ సి ,యస్ ,బీసీ ,మైనారిటీలకు కొన్ని హక్కులను దూరం చేయడమే కాకుండా రాజ్యాధికారంలో బహుజనులకు సమాన వాట దక్కనీయటం లేదు ,రాబోయే ఎన్నికల్లో 80 శాతం గల బహుజనులకు రాజ్యాధికారం కోసం బహుజనులం కోట్లడుదాం, బారాబర్ రాజ్యాధికారం సాధిద్దాం కార్యక్రమంలో దళిత ఐక్య సంఘటన డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి చంద్రయ్య ,కార్యదర్శి మేకల కోటేశ్వర్ ,ప్రజా పంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి వి ప్రభాకర్ ,రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లం దేవారాం , ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు రాంప్రసాద్ ,కొండి రామచందర్ సదాక్ ప్రమోద్ ,నూకల శేఖర్ , కిట్టు ,గుజ్జటి రాము,రాజేశ్వర్ గౌడ్ , సైఫ్ సిఈఓ ఫైన్ కన్సల్టెన్సీ ,ఇస్తకొద్దీన్ , ముజాహిద్ రమణ ఎలక్ట్రికల్ , కటికె కిషోర్, తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



నేరేడుచర్ల ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో 134 వ జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ సమాన హక్కులకోసం పోరాడిన మహనీయుడు, రాజ్యాంగ నిర్మాతగా, న్యాయవాదిగా సామాజిక సంస్కర్తగా, దళితులు మహిళలు కార్మికుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు.. ఆయన ఆశయాల కోసంకోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అదే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో సరికొప్పుల నాగేశ్వరరావు,అరుణ్, హుస్సేన్, వాస కర్ణాకర్, మచ్చ పవన్ కళ్యాణ్, కొమ్మరాజు శ్రీను, రాకేష్, వెంకన్న దయాకర్ సతీష్ జనసైనికులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### - వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



వనపర్తి జిల్లా ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. సోమవారం వనపర్తి మండలం శ్రీనివాసపురంలో %ూాజూ% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలో మొత్తం 422 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నామని రైతులు వరి ధాన్య విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు పడరాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. %×ఖు% ఆధ్వర్యంలో 200 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇందులో దొడ్డురకం ధాన్యం కొనుగోలు చేసేందుకు 90 సన్న రకాలు కొనుగోలు చేసేందుకు 110 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా %ూాజూ% ఆధ్వర్యంలో 214 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఇందులో దొడ్డ రకం కొనుగోలు చేసేందుకు 62, సన్న రకాలను కొనుగోలు చేసేందుకు 152 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా మెప్మా ఆధ్వర్యంలో 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో దొడ్డ రకం దాన్యం కొనుగోలు చేసేందుకు 3 కేంద్రాలు, సన్నని కాలు కొనుగోలు చేసేందుకు 5 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని దళారులను మోసపోకూడదని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు %ూాజూ% సిబ్బంది అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పులుమద్దిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిని శివయ్య ముదిరాజ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) : రాజ్యాంగ ప్రదాత దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు భారతరత్న డాక్టర్ భీం రావు అంబేద్కర్ అని వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిని శివయ్య ముదిరాజ్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాల్లో భాగంగా వికారాబాద్ మండల పరిధిలోగల పులుమద్ది గ్రామంలో మాజీ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి గ్రామ ప్రజలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలంకృతము చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు ఇచ్చిన స్ఫూర్తి భవిష్యత్తు సమాజానికి పునాదిరాయిగా నిలవాలని ఆకాంక్షించారు.రాజ్యాంగమే ఈ దేశానికి, ప్రజలకు రక్ష, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరి మీద ఉందని స్పష్టం చేశారు.

## గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ



భూపాలపల్లి జిల్లా 14 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు హన్మకొండ లోని చక్రవర్తి హాస్పిటల్స్ నిర్వాహకులు డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి,డాక్టర్ చంద్రిక రెడ్డి ల కుమారుడు ధ్రువ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం దానబస్తాలను అందజేశారు. మొదట వారి కుమారుడు ధృవ్ జన్మదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో వైద్యులు యూరాలజిస్ట్ నవీన్ కుమార్ రెడ్డి గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్యారెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు నిర్మల రెడ్డి శశికళ రెడ్డి గణపురం బీజేవైఎం నాయకులు మంద మహేష్ ఆకుల శ్రీనివాస్ మోరె ప్రేమ్ సాగర్లితదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి లో 27న మెగా జాబ్ మేళా

### నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్



భూపాలపల్లి జిల్లా 14 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)జిల్లా కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ.. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు సుమారు 58 వేల ఉద్యోగాలు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4, వివిధ శాఖలలో ఇవ్వడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ నిరుద్యోగ సమస్య చాలా ఎక్కువ ఉన్నందున నిరుద్యోగ యువత పెడదారిన పడకుండా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు త్వరగా సానుకూలంగా స్పందించారు. మత్తుకు మద్యానికి గంజాయి కి అలవాటు పడుతున్నారు ఇలా అవకుండా వారు బాగోగుల కోసం ఈ 27వ తేదీన టాస్క్ ఆధ్వర్యంలో 700 కంపెనీలు తో రోడ్డు మైసమ్మ వద్ద గల పుష్ప ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 27న ఉదయం 8 గంటల నుంచి అవసరమైతే సాయంత్రం ఏడు ఎనిమిది గంటల వరకు నిర్వహిస్తామని అన్నారు. ఈ మెగా జాయిన్ అమ్మాయిలకు పోలీస్ శాఖ సింగరేణి వైద్యశాఖ మరియు ఇతర శాఖలు కూడా తమ వతు ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రులు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మధు, దేవన్ పిప్పల రాజేందర్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, నిర్మల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చర్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

### ముఖ్యఅతిథిగా ఆర్మూర్ మాజీ ఎంపీపీ పస్క నరసయ్య

ఆర్మూర్ ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర)ఆలూర్ మండలంలోని మచ్చర్ల గ్రామంలో విశ్వారత్న బాబసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా ఆర్మూర్ మండల ఉమ్మడి ఎంపీపీ పస్క నర్సయ్య హాజరై అంబేద్కర్ కు పూల మాలతో నివాలులు అర్పించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాబ సాహెబ్ అంబేద్కర్ అందరివాడు అయన ఆలోచన, ఆచరణ ఆదర్శనీయం, అనుసరణీయం ప్రపంచం అయన సుట్టు తిరుగుతుంది ప్రపంచ వ్యాపితంగా నేటికీ పదిలక్షల పైబడి అయన విగ్రహాలు పెట్టినారు అని గుర్తు చేసినారు కొందరు ఉద్దేశపూర్వకంగా అంబేద్కర్ గారి కీర్తి ప్రతిష్టలను దిగజార్చేవిధంగా వ్యవహారిస్తున్నారు రాజకీయంగా బలపడటానికి, వారి భావజాలా వ్యాప్తికి కొందరికి రాజ్యాంగం అడ్డుగా మారడంతో దీనిని తొలగించాలని కుట్రలు చేస్తున్నారు అని అన్నారు అంబేద్కర్ కొందరి వాడిగా చేసే కుట్రలను బగ్నం చేసి సమసమాజ, సమతా మూర్తి గా బహుజన వాదులుగా మనమే ప్రపంచానికి మరో సారి పరిచయం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పెద్దమనుషులు, అంబేద్కర్ సంగం నాయకులు, పూలె అంబేద్కర్, యువజన సంగం నాయకులు మాజీ ఎంపీటీసీ మంతెన సంజీవ్, మార్ల ప్రభాకర్, సమీర్, పచ్చుక రాములు, చిన్నా గంగారాం, మార్ల శివకుమార్, సామెల్ మంగ్లారం నవీన్, రొడ్డ రాజేశ్వర్, స్వరూప, సవిత, చెన్నవ్వ,లత,రాణి సోని, సాయమ్మ ప్రజ్వాల్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం స్థానిక అంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సి.సి.బి. చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఇతర సంఘ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకోవాలని, బడుగు బలహీన వర్గాల పేద పిల్లలు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత శిఖరాలను అందుకోవడమే అంబేద్కర్ ఆశయ సాధన అని గుర్తు చేశారు. బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడనీ, వంద సంవత్సరాల క్రితమే భారత దేశం ఎలా ఉండాలి, చట్టాలు ఏ విధంగా ఉండాలి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలి, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. ఎంతోమంది పోరాటాల అనంతరం ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు నుండి తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఒక కమిటీని వేసి వర్గీకరణ పై నేడు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని నల్ల చెరువుకు అంబేద్కర్ పేరు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడ హరిజన వాడలు, హరిజన పాఠశాలలు అని పేరు లేకుండా వాటిని అంబేద్కర్ వాడలు, పాఠశాలలు అని నామకరణం చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో అంబేద్కర్ విగ్రహం గొప్పగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని విద్యలో అందరికీ సమాన, ఉన్నత అవకాశాలు కల్పించేందుకు వనపర్తిలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. విశ్రాంత ఐ. ఏ.ఎస్ సూచనల మేరకు ప్రతి ఒక మండలంలో కార్పొరేట్ స్థాయిలో ఒక గొప్ప పాఠశాలను ఏర్పాటు చేసి చుట్టు పక్కల గ్రామాల నుండి విద్యార్థులను తరలించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేన రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క కులానికో, మతానికో దేవుడు కాదని, ప్రతి ఒక్కడికి దేవుడని కొనియాడారు. ప్రతి పేదవారికి న్యాయం జరగాలని, సమాన హక్కులు కల్పించాలని అంబేద్కర్ కలలు కన్నాడని అన్నారు. అందుకే ప్రతి ఇంటికి అంబేద్కర్ ఆశయాలను తీసుకువెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ లండన్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్ లో డాక్టరేట్ పొందిన తొలి భారతీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. పింగళి వెంకయ్య జాతీయ పతాక రూపకల్పన కమిటీలో సభ్యునిగా ఉన్న అంబేద్కర్ జాతీయ పతాకం మధ్యలో అశోక చక్రం ఉండే విధంగా చూడటంలో అంబేద్కర్ ముఖ్య భూమిక పోషించాడని గుర్తు చేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు కనీసం పోస్ట్ గ్రాడ్యూట్ వరకు చదువుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు మరింత అభివృద్ధి సాధించి తమ జీవన విధానాన్ని మార్చుకోవాలని కోరారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడవడమే ఆయనకు నిజమైన నివాళి అని సూచించారు. అనంతరం కుల సంఘం నాయకులను శాలువాలతో సత్కరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సి.సి.బి చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంధం గట్టయ్య, ఉపాధ్యక్షుడు భోజరాజు, ఈ.డి. ఎస్సీ కార్పొరేషన్ అధికారి మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్, కుల సంఘాల నాయకులు గంధం నాగరాజు, కిరణ్ కుమార్, బోయ వెంకటేష్, రాజారాం, కేశవులు, మహేష్, అక్కమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్లి(కె )లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ముధోల్,ఏప్రిల్(విజన్ ఆంధ్ర): నర్సాపూర్ మండలంలోని అర్లి (కే) గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామప్రజలు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు,ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. "అంబేద్కర్ ఈ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పతనాన్ని సంతరించుకున్నదని ఆయన జీవిత సూత్రాలైన స్వేచ్ఛ, సమానత్వం,సామాజిక న్యాయం నేటికీ ప్రజల జీవితాల్లో మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పలువులు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,మాజీ ఎంపీటీసీ భోజన్న,అశోక్, ముత్యం దయాకర్, ముత్యం, మధుకర్,ప్రభాకర్, ఉత్తెజ్,గ్రామస్తులు, తదితరులు,పాల్గొన్నారు..

## అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది

### - జిల్లా బీజేపీ అధ్యక్షుడు నీలం చిన్న రాజులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (విజన్ఆంధ్ర)రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిలా కేంద్రంలోని అశోక్ నగర్ వాసవి ఉన్నత పాఠశాల వద్ద ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ నాయకులు భారత రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేశారు,ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని, అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోందనీ, భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతి చేసిందనీ అన్నారు. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసిందనీ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించిందనీ అన్నారు. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసిందనీ కొనియాడారు.

## అంబెడ్కర్ ఆశయాలను నెరవేరుద్దాం

### రైల్వే స్టేషన్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాంకృతం

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోటపల్లి సంతోషరాజు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర ) : బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించామని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కోటపల్లి సంతోషరాజు అన్నారు సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల రైల్వే స్టేషన్ సమీపములోనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాంకృతం చేశారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలననే నేటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలు ఫలాలను లబ్ధి పొందుతున్నారని స్పష్టం చేశారు రిజర్వేషన్ కల్పించడంతో అట్టడుగు సామాజిక ప్రజలు శాసనాల రూపకర్తల్లో భాగస్వాములు అవుతున్నారని గుర్తు చేశారు చదువుతోనే సంస్కారం వినయం గౌరవం సమాజంలో లభిస్తుందని ఆమె హితువు పలికారు ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థితుల్లోకి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు నిమ్నజాతి వర్గాల ప్రజలు బాగా చదువుకొని ఐఏఎస్ ఐపీఎస్ వంటి ఉన్నత పదవులు అధిష్టించాలని ఆమె కోరారు.

# అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన..

## – బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్

చేవెళ్ళ,ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర):అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన సాగుతోందని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం మొహినాబాద్ మున్సిపల్ కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తిగా ఈ దేశాన్ని ప్రధాని మోదీ మరింతగా ముందుకు తీసుకెళ్తున్నారని, ఆయన ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన సాగుతోందని చెప్పారు. ఈ దేశంలో ఆర్థిక అసమానతలు పోయి సమానత్వం సిద్దించాలని, ఇందులో భాగంగానే స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్ళు పూర్తయ్యే నాటికి.. అంటే 2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఏడాది అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ఈ దేశంలో అంబేద్కర్ లక్ష్యాలు, ఆకాంక్ష నెరవేరాలని, అంబేద్కర్ స్ఫూర్తిని అందరూ గుండెల్లో



నింపుకోవాలని అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్, సీనియర్ నాయకుడు కంచర్ల ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, మోర నరసింహారెడ్డి, వెంకటేష్ మాధవరెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది..

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ బడుగుల అభ్యున్నతకు చేసిన కృషి మరువలేనిదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని సంగెం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి.. మరువలేనిదని,ఆయన కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని అన్నారు. భూమి ఉన్నంతకాలం భారత ప్రజలకు ఆయన గుర్తుండిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించాలి

### జాయింట్ కలెక్టర్ రాంబాబు



సూర్యాపేట ఏప్రిల్ 14:(విజన్ ఆంధ్ర)అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ రాంబాబు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఫైర్ స్టేషన్ లో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు.అగ్ని నివారణ పట్ల అవగాహన పెంచుదాం సురక్షిత భారతాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారం రోజుల పాటు జన సమూహం ఉండే ప్రాంతాలలో అగ్ని ప్రమాద నివారణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేయాలన్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఇదే శాఖకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డి, జానయ్య, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సన్న బియ్యం

**– దళితవాడలో సన్నబియ భోజనం చేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**

వనపర్తి జిల్లా ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) నిరుపేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిరుపేదల కడుపు నింపుతోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు సోమవారం వనపర్తి పట్టణంలోని దళితవాడలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గంధం చిన్ననాగన్న ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్కరు ఇబ్బందులకు గురికాకూడదని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో పాటు, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అనిత అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఆయన దళితవాడలోని పలువురి కార్యకర్తల ఇండ్లను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చేవెళ్ల,ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర):భారతరత్న, రాజ్యాంగ ప్రధాత, ప్రపంచమేదావి, డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ళలో బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శమని తెలిపారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్, జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఎండోమెంట్ సెల్ సభ్యులు కేశపల్లి వెంకట్ రామిరెడ్డి, నాయకులు కుంచం శ్రీనివాస్, డాక్టర్ మల్గారి వైభవరెడ్డి, అనంత్ రెడ్డి, కృష్ణ గౌడ్ అడ్డేడ్ల శ్రీనివాస్, సామ మాణిక్య రెడ్డి, దేవుని శేర్వలింగం, బురాన్ విట్టలయ్య, ఆంజనేయులు గౌడ్, జ్ఞానేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అగ్రపల్లి



అశోక్, కృష్ణమోహన్ ముదిరాజ్, సత్యనారాయణ, కాసుల నాగరాజు, జయశంకర్, శ్రీకాంత్ రెడ్డి, చేగూరి ప్రవీణ్ రెడ్డి, అల్లాడ మధుసూదన్ రెడ్డి, నితీష్ రెడ్డి, బాల్ రెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, గోవర్ధన్, అభిలాష్ రెడ్డి, అభిలాష్ బాబు, శ్రీనివాస్, కళ్లెంల మహేందర్, యాదయ్య, మహేశ్వర్, హర్షిత్, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు

**భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక్కరి వారు కాదు అందరివాడు ఎమ్మెల్యే జి ఎస్ ఆర్**

భూపాలపల్లి జిల్లా 14 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)భూపాలపల్లి జిల్లాలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం, ఏర్పాటుచేసిన సభలో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... అంబేద్కర్ అంటే మామూలు వ్యక్తి కాదు ప్రపంచ మేధావి భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. 1907 సంవత్సరంలో మెట్రిక్ లెసన్ లో ఉత్తీర్ణతలైనారు.1916లో లండన్ చేరుకుని అక్కడ ఆర్థిక రాజకీయ శాస్త్రంతో పాటు బారిష్టర్ లా పూర్తి చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు అని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని పోరాడిన వ్యక్తి బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించే విధంగా కృషి చేశాడు అంటరానితనం నిర్మూల కీలక పాత్ర పోషించినాడు. ఈరోజు ప్రతి ఒక్కరూ చదువు, ఉద్యోగం రాజకీయం చేస్తున్నారంటే ఆనాడు బాబారాజ్ సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే గుర్తు చేసుకున్నారు.



ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. భారీ వర్షాలకు మొరంజ ఊరు కొట్టుకుపోయిన విషయంలో వ్యక్తి గల్లంతై దొరకపోవడంతో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ కుటుంబానికి ఎమ్మెల్యే సత్యనారాయణ 5 లక్షల ఆర్థిక సాయం అందించారు.

## కరీంపూర్ లో ఘనంగా అంబెద్కర్ జన్మదిన వేడుకలు

### కోటపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించామని కోటపల్లి మండల బిఆర్ఎస పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్ అన్నారు. సోమవారం కోటపల్లి మండల పరిధిలోగల కరీంపూర్ గ్రామంలో గ్రామ ప్రజలతో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అతని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కరీంపూర్ గ్రామంలో గ్రామస్థులందరు కలిసి గ్రామంలో ఊరేగింపు తీశారు. గ్రామస్థులందరికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల్ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ గ్రామ కమిటీ అధ్యక్షులు సాదత్ పటేల్ అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ శివరాజ్ గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత గిరిజన వెనుకబడిన తరగతుల ఆశాజ్యోతి అని డిసిసి జనరల్ సెక్రెటరీ ఎన్కతల వెంకటయ్య అన్నారు. సోమవారం మోమిన్ పెట్ మండల పరిధిలోగల మొరంగపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ధారూర్ మండల పరిధిలోగల కొండాపూర్ కలాన్ లో జోగులాలయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తిని స్మరించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మొరంగపల్లి గ్రామ ప్రజలు కొండాపూర్ కలాం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డా.అంబేద్కర్ జయంతి సందర్బంగా ధన్ పాల్ లక్ష్మీభాయ్,విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మజ్జిక పంపిణి



నిజామాబాద్,ఏప్రిల్ 14:(విజన్ ఆంధ్ర)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్బంగా ధన్ పాల్ లక్ష్మి భాయ్ మరియు విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ నగరంలోని పులాంగ్ చౌరస్తాలో మజ్జిక పంపిణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ట్రస్ట్ బాధ్యులు ధన్ పాల్ ప్రణయ్ కుమార్ మాట్లాడు తూ..సమాజంలో అందరికి సమానంగా స్వేచ్ఛ, సమానత్వం,ఓటు హక్కులను రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథం ద్వారా ప్రజలందరికి హక్కులను కల్పించిన మహనీయులు డా.బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.డా.బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కులతోనే నేడు సమాజంలో ప్రజలు కుల,మత,లింగ వివక్షత లేకుండా రాజకీయంగా, సామజికంగా,ఆర్థికంగా ఉన్నత శిఖరాలను అవరో దిస్తున్నారని అన్నారు.మహనీయుల జయంతి లు,వర్ధంతులు జరుపడానికే పరిమితం కాకుండా నేటి యువతరం అంబేద్కర్ ఆశయసాధనకు, వారి ఆకాంక్షలకు అనుకూలంగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**కోటి రూపాయలతో 33/11కె. వి ఉప విద్యుత్ కేంద్రాన్ని ప్రారంభించిన.రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

భూపాలపల్లి జిల్లా 14 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.ఆదివారం కాటారం మండల పరిధిలోని ధన్వాడ సబ్ స్టేషన్ లో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన అదనపు 33/11కెవి ఉప విద్యుత్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కాటారంలోని శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.కాటారం గ్రామ పంచాయతి కార్యాలయంలో 50 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతి భవనం, కాటారం మండలానికి సంబంధించిన కోటి రూపాయలతో నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్ నిర్మాణం (వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్ కోచ్, బ్యాడ్మింటన్ కోర్టు,ఓపెన్ జిమ్, క్రికెట్ నెట్) శంకుస్థాపన, 14 లక్షలతో కాటారంలో చిల్డ్రన్స్ పార్క్, 2 కోట్లతో పిడబ్ల్యు రోడ్డు దామరకుంట నుండి మానేరు వరకు బీటీ రోడ్ వరకు, 3 కోట్లతో ఒడిపిలవంచ నుండి గూడూరు జెడ్పీ రోడ్డు వరకు బీటీ రోడ్డు, 3 కోట్ల,95 లక్షలతో పిడబ్ల్యు రోడ్డు నుండి ధన్వాడ బూడిద పల్లి వరకు బీటీ రోడ్డు, 2 కోట్లతో గుండ్రాతిపల్లి నుండి ఊట్లపల్లి పోచమ్మ దేవాలయం వరకు బీటీ రోడ్డు, కోటి 90 లక్షల రూపాయలతో కాటారం మండలంలోని గ్రామాలలో అంతర్గత సిసి రోడ్డు మరియు సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు మరియు 2005 మహిళా సంఘాలకు3,12,64,235



రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శంకుస్థాపనలు, పంపిణీ చేశారు. అంతకుముందు కాటారం, మహాముత్తారం, మలహార్ రావు, మహాదేవ్ పూర్ మండలాలకు వైకుంఠ రథాలకు అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి ప్రారంభోత్సవం చేసి నాలుగు మండలాలకు అందచేశారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ సిఎస్ ఆర్ నిదులు 20 లక్షలతో అందించిన అంబులెన్స్ పలిమెల మండలానికి మంత్రి మీదుగా ప్రారంభోత్సవం చేసి అందచేశారు.మాజీ సభాపతి శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు, అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని బిఎల్ఎం గార్డెన్స్ లో మంత్రి కంటి అద్దాలను పేషెంట్లకు అందచేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కాటారం, మహాదేవపూర్, మహ ముత్తారం, మలహర్ రావు, పలిమెల మండల కు సంబంధించి 243 మంది లబ్ధిదారులకు కోటి 90 లక్షల విలువ వేసి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ధన్వాడ పాఠశాలలో 100 డేస్క్ బెంచ్ లను కాటారం మండలానికి సంబంధించిన 8 పాఠశాలలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రజలు చాలా సార్లు తన దృష్టికి తెచ్చారని అవన్నీ నేడు నెరవేర్చే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు.పిల్లలను బాగా చదివించాలని ఆ క్రమంలో అన్ని హంగులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు సబ్సిడీ ఇస్తున్నామని దరఖాస్తు చేసుకోవాలని పథకం వివరాలను వివరించారు. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నదని, మిగిలిన వాటా బ్యాంకు లేదా లబ్ధిదారులు చెల్లించాలని సూచించారు.పథకాన్ని నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని సూచించారు. మీరు మరో 10 మందికి ఉపాధి కల్పించాలని తెలిపారు. మే 15 నుండి 26వ తేది వరకు జరుగనున్న సరస్వతి పుష్కర పనులను 35 కోట్ల తో చేపట్టినట్లు తెలిపారు. టెంట్ సిటి ఏర్పాటు ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు. తన తండ్రి శ్రీపాదరావు రావు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని ఈ క్రమంలో మరింత.ఎం ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్ పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు,విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హార్ నాయక్, ఎంపీడీవో బాబు, తహసిల్దార్ నాగరాజు, ఎంపిఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఏ దేశంలో లేని కుల వ్యవస్థ మన దేశంలోనే ఉన్నది

## ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

**- పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఎస్. అశోక్ రెడ్డి**

**- ఏప్రిల్ 30 వరకు చెల్లించే వారికి అవకాశం**



వనపర్తి జిల్లా ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించి పెబ్బేరు పట్టణ అభివృద్ధి కోసం,పన్ను చెల్లింపు దారులు ఈ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఎస్. అశోక్ రెడ్డి కోరారు.సోమవారం వారు విజన్ ఆంధ్ర దిన పత్రికతో మాటా ్లడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను చెల్లింపుపై ఐదు శాతం రాయితీని ప్రకటించింది. ఎర్లీ బర్డ్ లో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం పన్ను మొత్తం ముందస్తుగా చెల్లిస్తే ఐదు శాతం రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు.ఈనెల 30 వరకు ఎర్లీ బర్డ్ లో ఆస్తి పన్ను చెల్లింపుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ ఆస్తి పన్ను సరైన టైంలో కట్టకపోతే రెండు శాతం పెనాల్టీ పడుతుందన్నారు.

**భారత రాజ్యాంగం, సుప్రీంకోర్టు తీర్పు వల్లనే ఈ వర్గీకరణ సాధ్యమైనది.. వర్గీకరణకు యావత్తు సమాజం సహకారం అందించింది... పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ.**



పాలేరు ఆర్.సి, ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర): ప్రపంచవ్యాప్తంగా భూమి లేని వారైనా ఉన్నారు కానీ ఏ దేశంలో లేని కుల వ్యవస్థ మనదేశంలోని ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ అన్నారు. మండల పరిధిలోని వల్లభి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట హైదరాబాదు నుండి కోదాడ మీదుగా వల్లభి గ్రామానికి చేరుకొని ప్రధాన సెంటర్ నుండి సీతారాముల దేవస్థానంలో పూజలు నిర్వహించి కాలినడకన ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహాన్ని ఆవిష్కరించి సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా భారతదేశంలో ముగ్గురు మహనీయులు జన్మించారని ఆ ముగ్గురు మహాత్మ జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రావ్ , డాక్టర్ అంబేద్కర్ మహనీయుల కుటుంబాలకు మనమెంతో రుణపడి ఉన్నామని తెలిపారు. ఆ ముగ్గురు పుట్టకపోతే ఈ వర్గాలకు ఈమాత్రం కూడా అవకాశాలు దొరికేవి కావన్నారు. కొన్ని కులాల వారే సంపద కలిగి ఉండాలని, స్వేచ్ఛగా తిరగాలని, సేవ చేయాలని ఈ దేశ సంస్కృతిలోనే ఉందని, కానీ వేల సంవత్సరాల క్రితం పుట్టిన మనల్ని ఈనాటికి అంటరాని వారిగానే చూడటం ఈ దేశంలో మాత్రమే ఉందని ఆవేదన చెందారు. ఈ కుల వ్యవస్థలో దళిత కుటుంబాలలో పుట్టిన బలహీన వర్గాలలో పుట్టిన ఎందరో మహానుభావులు ఈ దేశంలో కుల వివక్షనకు గురవుతూనే ఉన్నారన్నారు. 30 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని కానీ నేడు రాజ్యాంగం వల్ల సుప్రీంకోర్టు తీర్పు వల్ల వర్గీకరణ సాధించుకున్నామన్నారు. నేడు వర్గీకరణ న్యాయమైందని యావత్ సమాజమే తోడుగా నిలిచిందని వారందరికీ ఎప్పుడు కృతజ్ఞతలు తెలుపుతూ ఉంటామని తెలిపారు. వర్గీకరణ ఈ రెండు మూడు రోజుల్లోనే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టపరంగా అమలవుతుందని రానున్న రోజుల్లో తల్లిదండ్రులు పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని ఆ బాధ్యత సీరియస్ గా తీసుకోవాలన్నారు.

ఎంత కష్టం వచ్చినా చదివే విషయంలో ఏమాత్రం తగ్గొద్దని రేపటి పిల్లల భవిష్యత్తుకు పునాది వెయ్యాలని అన్నారు. రానున్న రోజుల్లో మన పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరారు. ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు గుండెపాక నరసయ్య మాదిగ, మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ, ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ, వినసపల్లి అశోక్ మాదిగ, కూరపాటి సునీల్ మాదిగ, తూరుగంటి అంజయ్య మాదిగ, వంగూరి ఆనందరావు మాదిగ, బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, నూకల నాగేశ్వరరావు మాదిగ, బొడ్డు అనిల్, పగిడి కత్తుల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ భవిష్యత్తు సమాజానికి స్ఫూర్తి

### శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర ) : రాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు భారతరత్న డాక్టర్ భీం రావు అంబేద్కర్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి లతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ మహనీయులు ఇచ్చిన స్ఫూర్తి భవిష్యత్తు సమాజానికి సామాజిక బాధ్యత, సమాజ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. రాజ్యాంగమే ఈ దేశానికి, ప్రజలకు రక్ష, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరి మీద ఉందని స్పీకర్ తెలిపారు. రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో రాజ్యాంగ పరిరక్షణకు ఎలా వ్యవహరించాలో భవిష్యత్తు తరాలకు తెలవాలని సూచించారు. అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక నక్షత్రం, ఎందుకంటే నక్షత్రం స్వయం ప్రకాశితం. తాను వెలుగుతూ..తన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలకు వెలుగులు పంచుతుంది. నక్షత్రం మాదిరిగానే అంబేద్కర్ గారు తాను జీవితంలో అత్యున్నత స్థానానికి వెలిగి... తన చుట్టూ ఉన్న సమాజానికి వెలుగులు పంచిన మహనీయుడు బాబాసాహెబ్ అన్నారు. ఈరోజు దేశంలో అట్టడుగు వర్గాలు విద్య, ఉద్యోగాలలో తమ వాటాను పొందుతూ, రాజకీయ రంగాలలో కీలకమైన పదవులలో ఉంటున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ గారే కల్పించిన రిజర్వేషన్లు మాత్రమేనని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే నేను ఈ రోజు రాష్ట్రంలో అత్యున్నత పదవి అయిన శాసనసభ సభాపతి అయ్యాను. భారతదేశంలో ఉన్న భిన్నత్వం ప్రపంచంలో ఏ దేశంలో లేదు . భిన్న కులాలు, విభిన్న భాషలు, భిన్న జాతులు, భిన్న మతాలు భిన్న సంస్కృతులు ఉండడం వల్ల మన రాజ్యాంగం రాయడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని, ప్రపంచంలోని దాదాపు 60 ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాలను పరిశీలన చేసి అతి విలువైన మన రాజ్యాంగాని రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించడం జరిగిందని తెలిపారు. అణగారిన వర్గాల ప్రజలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో నడవడానికి డా. బీ. ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు ఒక కారణమని ఆయన తెలిపారు. జీవనది ఎల్లప్పుడూ ఎలా ప్రవహిస్తుందో అలాగే అంబెద్కర్ విజ్ఞానం శతాబ్దాల పాటు ఈ దేశ యువతకు స్ఫూర్తిని ఇస్తుందని ఆయన తెలిపారు. రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు రెండు అటు పాలకులను, ఇటు ప్రజలను, క్రమశిక్షణమైన పద్ధతుల్లో దేశ ప్రగతికి తోడ్పడుతున్నాయి. అంబెడ్కర్ రచించిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడుకి సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా సమానమైన అవకాశాలు కల్పించిందని ఆయన పేర్కొన్నారు. పూరి గుడిసెలో, గిరిజన గూడేలల్లో పుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నారంటే అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ల పుణ్యమే అని ఆయన తెలిపారు. రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు, స్వేచ్ఛ స్వాతంత్ర్యం, సంక్షేమ కార్యక్రమాల అమలు అందరికీ అందాలి అప్పుడే అంబేద్కర్ కన్న కలలు నెరవేరుతాయని స్పీకర్ తెలిపారు. జయంతి ఉత్సవాల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె కాలే యాదయ్య, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, ఎస్సిడి డబ్ల్యూఓ మల్లేశం, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, పెద్ది అంజి, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, దళిత సంఘాల నాయకులు భీమయ్య, శంకర్, పెండ్యాల అనంతయ్య, ఆనంద్, అశోక్, కృష్ణయ్య, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మంచి ఆలోచన తోటి పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి రేషన్ షాపుల్లో సన్న బియ్యం తీసుకుంటున్న కుటుంబం ఇంట్లో భోజనం చేసి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ పట్టణం లోని టిడి గుట్ట లో నివాసం ఉంటున్న చిరు వ్యాపారి నర్సింహులు, పద్మమ్మ ఇంట్లో వారితో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మమ్మ రుచికరమైన వంటకాలు తయారు చేసి, కడుపు నిండా మాకు భోజనం పెట్టారని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏ ఉద్దేశంతో అయితే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందో ఆ ఉద్దేశం మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం పంపిణీ ఉండేదని, దానివలన చాలా మంది వాటిని బయటి వ్యక్తులకు అమ్మి షాపుల్లో సన్న బియ్యం కొనే వారని అలా చేయడం వల్ల పేద కుటుంబాలకు ఆర్థిక భారం కూడా పడేదని ఆయన చెప్పారు. ఇప్పుడు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ వలన ప్రతి కుటుంబానికి సుమారు 1000 రూపాయల నుంచి 1500 రూపాయల వరకు ఆదా అవుతుంది అని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే మా ఇంట్లో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని పద్మమ్మ నర్సింహులు దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న, ప్రశాంత్, నాయకులు నవనీత , చర్ల శ్రీనివాస్, శంకర్ , మొదటి పట్టణ సిఐ అప్పయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి





అనంతపురం ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర): భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల పెన్నిధి ప్రపంచ బహు విద్యావేత్త మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి మహోత్సవాన్ని అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా అంబేద్కర్ జయంతిని జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఉరవకొండలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అంబేద్కర్ జయంతి ని అంబేద్కర్ ఉత్సవ జయంతి జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున దళితులంతా ఏకమై బళ్ళారి బైపాస్ నుంచి క్లాక్ టవర్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం మొత్తం అంబేద్కర్ ఉత్సవ జయంతి జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ దళితులను అందరిని ఏకం చేసి అంబేద్కర్ సిద్ధాంతలపై ముందుకు వెళ్లాలని ప్రతి గ్రామానికి వెళ్లి బడుగు బలహీన కుటుంబాలలో అంబేద్కర్ చేసిన కార్యక్రమాలను వారికి వివరించి సోమవారం జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవానికి ప్రతి ఒక్కరు హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలని విన్నవించామని అందుకు నియోజకవర్గంలోని ప్రతి కుటుంబము నడుం బిగించి ఉరవకొండ కి తరలి రావడంతో ఉరవకొండ మొత్తం అంబేద్కర్ వారసులతో నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ అంబేద్కర్ జయంతి మహోత్సవం సందర్భంగా జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదానం, రక్తదాన శిబిరం అదేవిధంగా అంబేద్కర్ పాటలు తదితర వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో దళితులకు అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి చక్కగా వివరించడం జరిగిందని వారు విలేకరులకు తెలిపారు.

ఈ విధంగా అంబేద్కర్ జయంతిని జరుపుకోవాలని ఇకముందు కూడా దీనికంటే మెరుగైన రీతిగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అంబేద్కర్ జయంతిని జరుపుకునే విధంగా ముందుకు వెళతామని జేఏసీ కమిటీ స్పష్టం చేసింది.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి( విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 14 : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి మండలం గుండురు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత పలు గ్రామాల్లో పూలమాలలు వేసి అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మండల పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు – మధు ప్రసాద్

ఉరవకొండ ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర): నిన్నటి రోజున జరిగిన అంబేద్కర్ 134వ జయంతి మహోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై దిగ్విజయంగా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరవకొండ నియోజకవర్గం అంబేద్కర్ జయంతి జేఏసీ కన్వీనర్ మధు ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది అడుగు బలహీన వర్గాల దళితులకు అంబేద్కర్ గురించి పూర్తిగా అవగాహన లేనందున వారిలో చైతన్యపరిచి అంబేద్కర్ జయంతికి రావాలని ఉద్దేశంతో గత రెండు వారాల నుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వెళ్లి అంబేద్కర్ గురించి తెలియడం జరిగిందన్నారు. తాము చేసిన ప్రచారానికి ప్రతి ఒక్కరు సిద్ధమై సోమవారం జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవానికి పెద్ద ఎత్తున హాజరు కావడంతో చాలా సంతోషం వేసిందన్నారు. ఇంత జనం రావడం ఉరవకొండలో అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి మొదటిసారనీ పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి కార్యక్రమం విజయవంతానికి సహకరించిన జేఏసీ ప్రతినిధులకు కమిటీ మెంబర్లకు అదే విధంగా దళిత సోదరులకు మధు ప్రసాద్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.




# అంబేద్కర్ ఆశయాలతో యువత ముందుకు సాగాలి !!

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**
**- నందిగామలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**
**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,ఇతర కాంగ్రెస్ నాయకులు.**
**- పార్టీలకు అతీతంగా పాల్గొన్న నాయకులు.**

నందిగామ:ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర): అంబేద్కర్ ఆశయాలతో యువత ముందుకు సాగుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవభారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని, సోమవారం నందిగామ మండల కేంద్రంలోని ముఖ్యకుడాలి అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు ముఖ్యాతిధులుగా హాజరై డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. దేశంలో మతతత్వ శక్తులు రాజ్యాంగాన్ని అపాసం చేస్తున్నాయని ఆరోపించారు.బ్రిటిష్ పాలన కంటే బిజెపి పాలన నిరంకుశంగా కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, ధారలింగం, శివశంకర్ గౌడ్, జంగా నరసింహా, కొమ్ము కృష్ణ, బిఆర్ఎస్ నేతలు మామిళ్ళ సంతోష విట్టల్,ఈట గణేష్, జిల్లెల్ల వెంకట్ రెడ్డి, వంకాయల రాంరెడ్డి,కొమ్ము వెంకటయ్య,నేతలు చాకలి నరసింహ,సదర్ శీను,దేపల్లి అశోక్ గౌడ్,మంకాల శ్రీశైలం, ఆవులమంద శివశంకర్,దేపల్లి కుమార్ గౌడ్,జిల్లెల్ల రామ్ రెడ్డి,జిల్లెల్ల బాల్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి,వంకాయల రాం రెడ్డి, జిల్లెల జనార్ధన్ రెడ్డి,విక్రమ్ శర్మ, చెన్నగాళ్ల అశోక్,సీతారాములు, విగ్నేశ్వర్ రెడ్డి,చిందం నర్సింలు, లక్ష్మణ్ కుమార్,న్యాయవాది అంజి యాదవ్,పిట్టల



రాములు,ప్రబ్బయ్య, బొమ్మగల్ల నర్సింలు,సప్పిడి మహేష్, తడకల జంగయ్య,కొర్ణ గోపాల్, బొమ్మగళ్ల రాములు,ఎరగారి కృష్ణ, శివగాళ్ల కృష్ణ,శ్రీకాంత్,చెందు,కిరణ్ బాలు తదితరుల పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.